www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
13 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:294

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## కోకాపేట వరకే రికార్డు ధరలు

మిగిలిన ప్రాంతాల్లో బహిరంగ మార్కెట్ కంటే తక్కువే
హైదరాబాద్ గ్రోత్‌కు కోకాపేట భూముల ధరలే నిదర్శనం
ట్రిపుల్ వన్ జీవో పరిధిలో మార్కెట్లోకి వచ్చే భూములు తక్కువే
వేల ఎకరాల భూములు ఉన్నా లావాదేవీలకు ఆస్కారం లేదు
దీంతో రియల్ మార్కెట్‌కు ప్రయోజనం ఉండదు
ఇప్పుడంతా ముచ్చెర్ల, ముంబై హైవేలదే రియల్ హవా

రియల్ టాక్‌లో పేజీ 9



## కాంగ్రెస్ పార్టీదే విజయమంటున్న సర్వేలు...

### వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ
### త్వరలోనే బస్సు యాత్ర
### భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**భువనగిరి,విశాల భారతి:**
కాంగ్రెస్ స్టార్ క్యాపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే విజయమని.. సర్వేలన్నీ ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చాలా స్ట్రాంగ్‌గా ఉందని.. గెలుస్తుందన్న నమ్మకం ప్రతీ ఒక్కరిలో బలంగా ఉందన్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మొన్నటివరకు కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం జరిగితే ఒక్క రూపాయి ఇవ్వలేదని మండిపడ్డారు. గ్రూప్2 పరీక్ష పోస్ట్‌పోన్ చేయమంటే చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగాలు పారదర్శకంగా ఇస్తామని ప్రకటించారు. 5 లక్షల మంది టీఆర్టీ కోసం ఎదురుచూస్తున్నారని... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 2, 3 నెలల్లోనే నోటిఫికేషన్ ఇస్తామన్నారు. గ్రామ పంచాయతీలకు కూడా నిధులు ఇవ్వడం లేదని కోమటిరెడ్డి ఆరోపించారు. విచ్చలవిడిగా భూములు అమ్మేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 వేల

..మిగతా |2| లో

"వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల .. కాంగ్రెస్‌లో విలీనంపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కొన్ని హామీల విషయంలో స్పష్టత రావాల్సి ఉండటంతో ఎదురు చూస్తున్నారు. ఢిల్లీలో ఖర్గేతో సమావేశం అయిన షర్మిల.. పలు అంశాలపై చర్చలు జరిపి హైదరాబాద్ తిరిగి వచ్చారు. వచ్చే వారం రోజుల్లో మొత్తం చర్చలు పూర్తవుతాయని వైఎస్ఆర్‌టీపీ వర్గాలు చెబుతున్నారు.

# మరోవారంలో షర్మిల పార్టీ విలీనం

### సెగ్మెంట్ పైనే చిక్కుముడి



- ఖర్గేతో పలు దఫాల చర్చలు..
- పాలేరు స్థానం కోసం షర్మిల పట్టు
- సికింద్రాబాద్ ఇస్తామంటున్న కాంగ్రెస్ హైకమాండ్
- ఏపీకి వెళ్లేందుకు షర్మిల నిరాసక్తత

**విశాలభారతి,హైదరాబాద్:**
షర్మిల పార్టీ విలీనం తర్వాత తనకు లభించే ప్రాధాన్యతపై స్పష్టత కోరుతున్నారు. తనకు పాలేరు టిక్కెట్ ఇవ్వాలని అంటున్నారు. అయితే పాలేరు నుంచి పోటీ చేసేందుకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడీ అయ్యారు. దీంతో షర్మిలను సికింద్రాబాద్ నుంచి పోటీ చేయమని హైకమాండ్ ఆఫర్ ఇచ్చినట్లుగా చెబుతున్నారు.

**గ్రేటర్ లో ఏదో ఓ సీటు నుంచి పోటీ చేయమని ఆఫర్**
సికింద్రాబాద్ కాకపోయినా జంట నగరాల్లో ఏదో ఓ నియోజకవర్గం ఎంపిక చేసుకోవచ్చని సూచించినట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో ఆమె సేవలు.. ఏపీకి కూడా అవసరం అని అక్కడ కూడా పని చేయాల్సి ఉంటుందని హైకమాండ్ చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే షర్మిల ఏపీ రాజకీయాల్లో జోక్యం చేసుకోవడానికి ఆసక్తిగా లేరని చెబుతున్నారు. తన ఇద్దరు బిడ్డలు వేర్వేరు రాష్ట్రాల్లో రాజకీయం చేస్తారని ఒకరికొకరికి పోటీ ఉండదని విజయలక్ష్మి చెబుతూ వస్తున్నారు. ఇప్పుడు షర్మిల ఏపీలో ప్రచారం చేస్తే అది జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకం అవుతుంది. అందుకే షర్మిల తటపటాయిస్తున్నారని అంటున్నారు.

**ఏపీలోనూ షర్మిలను రాజకీయంగా యాక్టివ్ చేసే అవకాశం**
కాంగ్రెస్ హైకమాండ్ కూడా షర్మిలను పూర్తి స్థాయిలో ఏపీలో పార్టీ పునర్వైభవం కోసం ఉపయోగించుకోవాలని భావిస్తోంది. వైఎస్ మరణం తర్వాత ఆయన కుమారుడు జగన్ సొంత పార్టీ పెట్టుకోవడంతో కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అంతా వైసీపీకి వెళ్లిపోయింది. మళ్లీ కాంగ్రెస్ ఓటర్లు కాంగ్రెస్ కు రావాలంటే... వైఎస్ఆర్ వారసుల్లో ఒకరు అయిన షర్మిల వల్లే సాధ్యమని అంచనా వేస్తున్నారు. అందుకే ఈ ఎన్నికల్లో షర్మిలకు తెలంగాణలో పోటీ చేయడానికి సీటు ఇచ్చినా .. తర్వాత జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో .. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున కీలక పాత్ర పోషించేలా చేయాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది.

**వారంలో కాంగ్రెస్ లో షర్మిల పార్టీ విలీనం పూర్తి**
దక్షిణాదిన కాంగ్రెస్ పార్టీకి ఒకప్పు కంచుకోటల్లాంటి రాష్ట్రాలు ఉండేవి. అందులో ఏపీ కూడా ఒకటి. ఒక సారి అధికారం కోల్పోయినా.. మళ్లీ చేతికి అధికారం అందుతూ ఉండేది.కానీ.. రాష్ట్ర విభజన తర్వాత ఏ రాష్ట్రంలోనూ అధికారంలోకి రాలేకపోతున్నారు. ఆ పరిస్థితిని షర్మిల ద్వారా మార్చాలని కాంగ్రెస్ అనుకుంటోంది. వచ్చే వారంలో ష్రమిల పార్టీ విలీన ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది.




## ఐసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పు..

- ఆగస్టు 14న జరగాల్సిన కౌన్సెలింగ్ సెప్టెంబర్ 6కు వాయిదా
- తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రకటన

**తెలంగాణ,బ్యూరో విశాల భారతి:**
ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించే ఐసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో తెలంగాణ ఉన్నత విద్యా మండలి మార్పులు చేసింది. ఆగస్టు 14న జరగాల్సిన కౌన్సెలింగ్ వాయిదా వేసి.. సెప్టెంబర్ 6కు మార్పు చేసింది. దీంతో కొత్త షెడ్యూల్‌ను కూడా విద్యా శాఖ ప్రకటించింది. సెప్టెంబర్ 6 నుంచి 11 వరకు ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్య కమిషనర్ వాకాటి కరుణ తెలిపారు. 8 నుంచి 12వ తేదీల వరకు ఐసెట్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన చేయనుంది. సెప్టెంబరు 8 నుంచి 13వరకు వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ మొదలవుతుంది. సెప్టెంబర్ 17న ఎంబీఏ, ఎంసీఏ తొలివిడత సీట్ల కేటాయింపు చేయనుంది. 22 నుంచి ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్ జరగనుంది. 28న ఎంబీఏ, ఎంసీఏ తుది విడత సీట్లు కేటాయిస్తారు. సీటు వచ్చిన విద్యార్థులు 29, 30 తేదీల్లో సంబంధిత కాలేజీల్లో చేరాలని కన్వీనర్ తెలిపారు. 29న స్పాట్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు కాకతీయ వర్సిటీ వెల్లడించింది. మరోవైపు కన్వీనర్ కోటాలో ఇంజినీరింగ్ సీటు పొందిన అభ్యర్థులు కాలేజీల్లో రిపోర్టు చేసేందుకు గడువు నేటితో ముగియాల్సి ఉండగా.. దాన్ని ఆదివారం వరకు పొడిగించినట్లు కన్వీనర్ తెలిపారు.




## ఓయూను డెవలప్ చేస్తాం

### నిజాం కాలేజీలో చదువుకున్నందుకు గర్వపడుతున్నా
### ఐటీ మంత్రి కేటీఆర్

**విశాలభారతి,హైదరాబాద్:**
ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతుందని మున్సిపల్ మంత్రి కేటీఆర్ అన్నారు. నిజాం కాలేజీ బాలుర హాస్టల్ నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. దాదాపు రూ.18.75 కోట్లతో హాస్టల్ భవనాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ నిజాం కాలేజీలో తన స్టూడెంట్ లైఫ్‌ను గుర్తు చేసుకున్నారు. 199396 వరకు నిజాం కాలేజీలోనే చదువుకున్నానని, ఇక్కడికి వచ్చిన ప్రతిసారి తన విద్యార్థి జీవిత జ్ఞాపకాలు గుర్తుకొస్తాయని చెప్పారు.
నిజాం కాలేజీలో చదువుకున్నందుకు గర్వపడతానని కేటీఆర్ అన్నారు. నిజాం కాలేజీకి గొప్ప పేరు ఉందని, తాను విదేశాలకు వెళ్ళినప్పుడు కూడా నిజాం కాలేజీలో చదువుకున్న విషయాన్ని గర్వంగా చెబుతానన్నారు. ఈరోజు రాష్ట్ర యూనివర్సిటీలలో ఉస్మానియా నాల్గవ అత్యుత్తమ స్థానాన్ని సాధించడం సంతోషకరమని తెలిపారు. వీసీ రవీందర్ యూనివర్సిటీ అభివృద్ధి కోసం మంచి కార్యక్రమాలు చేపడుతున్నారు చెప్పారు. ఉస్మానియా అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేసేలా ప్రారంభించిన కార్యక్రమం బాగుంది అని కొనియాడారు.
తెలంగాణ TSATతో ఉస్మానియా టీవీ ఏర్పాటు చేయడం ద్వారా మారుతున్న పరిస్థితులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విద్యను ఎక్కువ మందికి చేరేలా ప్రయత్నాలు చేయడం స్వాగతించదగ్గ విషయమన్నారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి నిజాం కాలేజీ స్టూడెంట్ అయి కూడా కాలేజీ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. గతంలో డిగ్రీ బాలికల కోసం హాస్టల్ వసతి లేనప్పుడు వెంటనే స్పందించి హాస్టల్ నిర్మాణం చేసి, ప్రారంభించుకున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు వసతి సౌకర్యం ఉండాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.
విద్యాశాఖ నిధులకు అదనంగా పురపాలక శాఖలోని హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో 40 కోట్ల 75 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది అని వెల్లడించారు. ఈరోజు బాయ్స్ హాస్టల్ తో పాటు అదనపు తరగతి గదులు పదింటిని నిర్మాణం చేసుకోబోతున్నామని, 15 నెలల్లో ఈ కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. నిజాం కాలేజ్ గ్రౌండ్‌కు ఇబ్బంది రాకుండా ఈ భవన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఉద్యమ కాలంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా విద్యార్థులు, అధ్యాపకుల పట్ల తమకు ప్రత్యేక గౌరవం ఉంది అని, వారి కోసం ఎంత అవసరమైతే అంత సహాయం చేస్తామని అన్నారు మంత్రి కేటీఆర్.
నిజాం కాలేజీ విద్యార్థుల పట్ల ప్రత్యేక ప్రేమ చూపిస్తున్న పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కు విద్యాశాఖ తరఫున మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎంతోమంది నిజాం కాలేజీలో చదువుకున్నప్పటికీ మంత్రి కేటీఆర్ మాత్రం కాలేజీ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు.

## కేసీఆర్ డబుల్ మోసం...

- ఆయన పాలనలో ఇళ్లు పేపర్ల మీదే ఉంటాయి...భూమి మీద ఉండవు
- మరోసారి అధికారంలోకి వస్తే పేదవాళ్ల ఇంటి కల ఎప్పటికీ తీరదు
- పేదల ఇండ్లొచ్చే దాక బీజేపీ పోరాటం చేస్తుంది
- 30 శాతం వాటాలు తీసుకునే కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి
- ఇందిరాపార్క్ వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ధర్నా
- పాల్గొన్న కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**హైదరాబాద్,విశాల భారతి:**
రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద ధర్నా చేపట్టారు. గత ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీఆర్ఎస్ రెండు పడక గదుల ఇళ్ల హామీ ఇచ్చి విస్మరించిందని.. ప్రస్తుతం మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఇచ్చిన హామీని కేసీఆర్ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డితో పాటు బీజేపీ ప్రచార కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ సహా పలువురు జాతీయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

..మిగతా |2| లో



## మణిపుర్ మండిపోతుంది...

- దాని గురించి ప్రశ్నిస్తే అనవసర విషయాలు అంటున్నారు
- మౌనంగా ఉంటే గాయాలు రాచపుండు అవుతాయి
- సినీ నటుడు ప్రకాశ్‌రాజ్

**హైదరాబాద్,విశాల భారతి:**
హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య కళానిలయంలో సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆవిర్భావ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫోరం బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. మౌనంగా ఉంటే శరీరానికి తగిలిన గాయాలు మానిపోతాయి కానీ.. దేశానికి తగిలిన గాయాలు

..మిగతా |2| లో

## గ్రూప్ 2 వాయిదా

- అభ్యర్థుల ఆందోళనతో దిగొచ్చిన సర్కారు
- నవంబర్ లో పరీక్ష నిర్వహణ

**విశాలభారతి,హైదరాబాద్:** గ్రూప్ 2 అభ్యర్థుల ఉద్యమం ఫలించింది. పరీక్షను వాయిదా వేయాలంటూ చాలా రోజులుగా గ్రూప్ 2 అభ్యర్థులు పోరాడుతున్న విషయం తెలిసిందే. విద్యార్థి సంఘాలతో కలిసి అభ్యర్థులు

..మిగతా 2 లో



## కేసీఆర్ నియంత పోకడకు ఇది నిదర్శనం

మొదటిపేజీ తరువాయి

మందిపై లాఠీచార్జి చేశారని, ప్రశ్నించిన నిరుద్యోగులపై అక్రమ కేసులు బనాయించారని నిలదీశారు. అంగట్లో ప్రశ్నాపత్రాలు అమ్ముకొని నిరుద్యోగుల కడుపుల్లో మట్టి కొట్టారన్నారు. ఇకనైనా దుర్మార్గపు ఆలోచన మానుకొని, నిరుద్యోగులు కోరుతున్నట్లు గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని, నిరుద్యోగులతో చర్చించి క్రమపద్ధతి ప్రకారం పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే బంధిపోట్ల రాష్ట్ర సమితిని నిరుద్యోగులే బొంద పెడతారని, ప్రగతిభవన్ గడీలను బద్దలు కొట్టి రోడ్డుపైకి ఈడుస్తారని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీదే విజయమంటున్న సర్వేలు...

మొదటిపేజీ తరువాయి

కోట్లు కేవలం మద్యం అమ్మకాలపైనే వస్తున్నాయని.. ఆ పైసలన్నీ ఎటుపోతున్నాయంటూ ప్రశ్నించారు.

**కరెంట్‌పై ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలే...**

24 గంటల కరెంట్ పై ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలని వెల్లడించారు. లాగ్ బుక్స్‌తో అన్నీ బయటపెట్టానని పేర్కొన్న కోమటిరెడ్డి.. మరోసారి సబ్‌స్టేషన్ దగ్గర ధర్నాకు దిగుతా.. దెబ్బకు కేసీఆర్ దిగి రావాలంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 24 గంటల కరెంట్ ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంతకం 2 లక్షల రుణమాఫీపైనే చేస్తామని చెప్పుకొచ్చారు కోమటిరెడ్డి. 4 వేల రూపాయల పెన్షన్ కూడా ఇస్తామన్నారు. భువనగిరి అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్‌ను గెలిపిస్తానని కోమటిరెడ్డి పేర్కొన్నారు. భువనగిరి అంటేనే పోరాటాలకు మారుపేరని కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఫ్యాన్లు, బాత్రూమ్లు లేకపోతే తానే స్వయంగా.. 20 లక్షలు పెట్టి బాగు చేయించినట్టు తెలిపారు. మైనార్టీల కోసం 20 లక్షలు పెట్టి దర్గా కట్టించానన్నారు. పేద విద్యార్థులు నా దగ్గరకు వస్తే పార్టీలకు అతీతంగానే సాయం చేస్తున్నానని చెప్పుకొచ్చారు. ఈనెల 16, 17 తర్వాత బస్సుయాత్ర మొదలుపెడతామని.. తెలంగాణ అంతా కాంగ్రెస్ నేతలంతా పర్యటిస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు.




## కేసీఆర్ డబుల్ మోసం...

మొదటిపేజీ తరువాయి

బీఆర్ ఎస్ ప్రభుత్వ తీరుపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

**ఇళ్లు పేపర్ల మీదే ఉంటాయి... భూమి మీద ఉండవు**

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రెండు పడక గదుల ఇళ్లు పేపర్ల మీదే ఉంటాయని.. భూమి మీద ఉండవని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి పేదల సమస్యల పట్ల చిత్త శుద్ధి లేదని మండిపడ్డారు. పేదలకు ఇళ్లు ఇవ్వకపోతే.. ఓట్లు అడగనని 2017లో కేసీఆర్ అన్నారని ఆయన గుర్తు చేశారు. ప్రగతిభవన్‌ను 4 నెలలు, సచివాలయాన్ని 8 నెలల్లో నిర్మించారని.. పేద ప్రజలకు ఇచ్చే ఇళ్లు కట్టడానికి మాత్రం ఏళ్ల సమయం పడుతోందని విమర్శించారు. అక్కడక్కడ కొన్ని కట్టినా.. ఆ ఇళ్లను ఇంకా ప్రజలకు పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే మరోసారి కేసీఆర్ అధికారంలోకి వస్తే.. పేదవాళ్ల ఇంటి కల ఎప్పటికీ తీరదని ఆక్షేపించారు.

**రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుంది...**

'కేసీఆర్ పాలనలో రెండు పడక గదుల ఇళ్లు పేపర్ల మీదే ఉంటాయి.. భూమి మీద ఉండవు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి పేదల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదు. పేదలకు ఇళ్లు ఇవ్వకపోతే.. ఓట్లు అడగనని 2017లో కేసీఆర్ అన్నారు. ప్రగతి భవన్‌ను 4 నెలలు, సచివాలయాన్ని 8 నెలల్లో నిర్మించారు. పేదలకు ఇచ్చే ఇళ్లు కట్టడానికి మాత్రం ఏళ్లు పడుతోంది. అక్కడక్కడ కట్టినా.. ఇళ్లు ఇంకా ప్రజలకు పంపిణీ చేయడం లేదు. మరోసారి కేసీఆర్ అధికారంలోకి వస్తే.. పేదవాళ్ల ఇంటి కల ఎప్పటికీ తీరదు'అని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే దళితబంధు పేరుతో దళితులను.. నిరుద్యోగ భృతి పేరుతో విద్యార్థులను కేసీఆర్ దగా చేశారని విమర్శించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు వస్తాయన్నారు. 4 నెలల్లో ప్రగతిభవన్ కట్టుకున్న కేసీఆర్‌కు పేదలకు ఇచ్చే ఇళ్లపై చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. పేదలకు ఇళ్లు కడితే కేంద్రం వాటా తీసుకొచ్చే బాధ్యత తనదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ రూ.3 లక్షలతో పునాదులు కూడా పూర్తికావు గృహలక్ష్మి పథకంతో రూ.3 లక్షలు ఇస్తామంటున్నారని.. ఆ డబ్బులతో ఇంటి పునాదులు కూడా పూర్తికావని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే.. గృహలక్ష్మి పథకం కింద రూ.5 లక్షలు ఇస్తామని ప్రకటించారు. ఈ క్రమంలోనే బడంగ్‌పేట అసైన్డ్ భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడిన ఆయన.. గ్రూపు 2 పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగుల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## మణిపూర్ మండిపోతుంది...

మొదటిపేజీ తరువాయి

రాచపుండు అవుతాయని అని ప్రకాశ్‌రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజం సందిగ్ధతలో ఉందని చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు.. రాజకీయ వేదికగా మారాయని ప్రకాశ్‌రాజ్ అభిప్రాయపడ్డారు. వంద రోజులుగా మణిపూర్ మండిపోతుందని.. మణిపూర్ గురించి ప్రశ్నిస్తే అనవసర విషయాలు ప్రస్తావించారని అంటున్నారని వాపోయారు. దేశంలో గొప్పగా చెప్పుకోవడానికి ఏమీ లేదని.. కులం, మతోన్మాదం విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రజల పన్నులతో ఎన్నికైన ఎంపీలు ఈ పది రోజుల సమావేశాల్లో



ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రతిభ ఉంటేనే రచయిత, కవి, కళాకారుడు కాలేరని... సమాజ పరిస్థితులపై స్పందించగలిగితేనే రాణించగలుగుతారని ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యానించారు.

## గ్రూప్ 2 వాయిదా

మొదటిపేజీ తరువాయి

ఉద్యమిస్తున్నారు. విపక్షాలు సైతం వారికి సహకరించారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చింది. గ్రూప్2 పరీక్ష వాయిదాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈనెల 29, 30న జరగాల్సిన గ్రూప్ 2 పరీక్ష నవంబర్‌కు వాయిదా పడింది. గ్రూప్2 పరీక్ష రీ షెడ్యూల్ గురించి సీఎస్‌తో ముఖ్యమంత్రి కేసీఆర్ చర్చించారు. టీఎస్‌పీఎస్సీతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సీఎస్‌కు సూచించారు. లక్షలాది మంది విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. భవిష్యత్‌లో విడుదల చేసే నోటిఫికేషన్ల విషయంలోనూ అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని సీఎస్‌కు సూచించారు. అభ్యర్థులు పరీక్షకు సన్నద్ధమయ్యేందుకు తగిన సమయం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. సీఎం కేసీఆర్ ఆదేశాలమేరకు సీఎస్ శాంతికుమారి టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, కార్యదర్శితో చర్చించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గ్రూప్2 పరీక్షలను మూడు నెలలపాటు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ అభ్యర్థులు గురువారం చేపట్టిన టీఎస్‌పీఎస్సీ కార్యాలయ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసిన విషయం తెలిసిందే.

# వాట్సాప్ మల్టీ అకౌంట్ ఫీచర్..

- ఒకే యాప్‌లో రెండు అకౌంట్లు
- ఇకపై క్లోనింగ్ యాప్స్‌తో పనిలేదు!

**విశాల భారతి,వెబ్ డెస్క్:** వాట్సాప్ తన యూజర్ల కోసం మరో అదిరిపోయే ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఇకపై యూజర్లు ఒకే యాప్‌లో.. రెండు వేర్వేరు వాట్సాప్ ఖాతాలను వినియోగించుకునే విధంగా సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటి వరకు యూజర్లు ఒక ఫోన్‌లో కేవలం ఒకే వాట్సాప్ ఖాతాను వినియోగించుకోగలుగుతున్నారు. లేదంటే.. క్లోనింగ్ యాప్స్ ఉపయోగిస్తున్నారు. దీని వల్ల భద్రతా పరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. అందుకే కొందరు కొందరు రెండు వాట్సాప్ ఖాతాలను యాక్సెస్ చేసేందుకు రెండు ఫోన్లు ఉపయోగిస్తున్నారు. అందుకే ఈ ఇబ్బందికి చెక్ పెడుతూ వాట్సాప్ ఈ సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనితో యూజర్లు ఒకే వాట్సాప్ యాప్‌లో రెండు వేర్వేరు ఖాతాలను నిర్వహించుకోవచ్చు.




**ఒకే యాప్‌లో రెండు ఖాతాలు**

వాట్సాప్ మల్టీ అకౌంట్ ఫీచర్ అందుబాటులోకి వచ్చిన వారు.. తమ వాట్సాప్ ఖాతాలో క్యూఆర్ కోడ్ ఆప్షన్ వద్ద యారో (బాణం) గుర్తు సాయంతో మరో అకౌంట్‌ని యాడ్ చేసుకోవచ్చు. అంటే రెండు వాట్సాప్ ఖాతాల మధ్య చాలా సులభంగా స్విచ్ కావచ్చు. దీని వల్ల ఒకే సమయంలో ఒక ఖాతాలో వ్యక్తిగత సంభాషణలు చేయవచ్చు. మరో ఖాతా వృత్తి, ఉద్యోగ పరమైన సంభాషణలు జరపవచ్చు. ప్రస్తుతం ఈ వాట్సాప్ మల్టీ అకౌంట్ ఫీచర్ బీటా యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలోనే ఇది మిగతా యూజర్లకు కూడా అందుబాటులోకి రానుంది. వాట్సాప్ ఇప్పటికే లాక్ చాట్, స్క్రీన్ షేరింగ్, మల్టీ డివైజ్ ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. ఇంకా ఎన్నో భద్రతా పరమైన ఫీచర్లను కూడా నిరంతరాయంగా అప్‌డేట్ చేస్తోంది.

ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ తన వినియోగదారుల కోసం ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్లను తీసుకొస్తోంది. తాజాగా గూగుల్ మీట్, జూమ్ తరహాలో వాట్సాప్ వీడియో కాలింగ్ ఫెసిలిటీని అందుబాటులోకి తెచ్చింది. అలాగే వాట్సాప్ గ్రూప్‌లో ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు.. వాట్సాప్ అడ్మిన్ రివ్యూ ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా గ్రూప్ చాట్‌లో ఎవరైనా అసభ్యకరమైన, అభ్యంతరకరమైన మెసేజ్‌లు పెడితే, వాటిని గ్రూప్ అడ్మిన్‌లు డిలీట్ చేయగలుగుతారు.





## నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ ది

- మంత్రి కేటీఆర్
- కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ
- రూ.28 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రజా శ్రేయస్సే ముఖ్యమంత్రి లక్ష్యం
- చేనేత బీమాతో ధీమాగా నేతన్నలు - ఎమ్మెల్యే
- చేనేత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి,విశాలభారతి:** భువనగిరి నియోజకవర్గం భూదాన్ పోచంపల్లి లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలనీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిదులుగా రాష్ట్ర ఐటి,మున్సిపల్, చేనేత జోళి శాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా మంత్రులతో కలిసి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పట్టణంలో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం హ్యాండ్లూమ్ పునర్వి కేంద్రాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. కనుముక్కల గ్రామంలో ఉన్న హ్యాండ్లూమ్ టెక్స్ టైల్ పార్క్ సందర్శించారు. ఈ సందర్భంగా పోచంపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన నేతన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. భూదాన్ పోచంపల్లి పట్టణంలో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజి , దోబీ ఘాట్ , ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లకు 28 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు కెటి రామారావు , జగదీష్ రెడ్డిలు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ లో పద్మశాలీయుల జీవితాలలో వెలుగులు నింపాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి వారి భవిష్యత్తు కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. చేనేత కార్మికులు ఆర్థికంగా వెనుకబడి ఉన్న కారణముగా నేతకార్మికుల జీవన స్థితిగతులను క్షుణ్ణముగా పరిశీలించిన ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 2018 సం.లో రాష్ట్ర వ్యాప్తముగా ఋణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ ఋణమాఫీలో భాగంగా పోచంపల్లి పరిధిలో గల చేనేత కార్మికులు సుమారు 5 కోట్ల 20 లక్షల రూపాయల లబ్ధి పొందడం జరిగిందన్నారు. గతములో కేంద్ర ప్రభుత్వము 1 సం.నికి 15 వేల వరకు ఉన్నటువంటి ఐసిఐసిఐ లొంబార్డ్ హెల్త్ కార్డుల పథకాన్ని కేంద్ర ప్రభుత్వము వైఫల్యము కారణంగా, చేనేత కార్మికుల ఆరోగ్య పరమైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగా సంవత్సరానికి 25 వేల హెల్త్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. అనంతరం భువనగిరి శాసనసభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వస్త్రాల ఉత్పత్తుల్లో ప్రపంచానికే తలమానికముగా నిలిచిన ఈ చేనేతన్నలకు వెన్నుదన్నుగా ఉంటూ భవిష్యత్తులో కూడా ఈ వృతి కళాకారులకు ప్రోత్సహించాలని అన్నారు. తెలంగాణ టెక్స్ టైల్ మరియు అపరేల్ పాలసీ ద్వారా మంత్రి కె.టి.ఆర్. పోచంపల్లి పట్టణానికి చెందిన జాతీయ అవార్డ్ గ్రహీత సాయిని భరత్ కి సుమారు 3 కోట్ల రూపాయలు ఇన్సెంటివ్ తో కూడిన లోన్ ఇప్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో పోచంపల్లి ప్రాంతములో ఇదే వేదిక నుండి ఐటి, చేనేత జౌళి శాఖ మంత్రి కేటీఆర్ చేనేతకు చేయుత అనే అద్భుతమైన త్రిఫ్ట్ పథకాన్ని ప్రవేశపెట్టి పోచంపల్లి మీద ఉన్న ప్రేమను ఆనాడు చాటుకోవడమ్ జరిగిందన్నారు." చేనేత మిత్ర " అనే పథకము ద్వారా ప్రతి చేనేత కార్మికునికి 40 శాతం యార్న్ సబ్సిడీ అందించడం జరిగిందన్నారు. మంత్రి కేటీఆర్ చొరవతో గడచిన (6) నెలలోనే 2వ విడత ఉచిత భీమా పథకాన్ని పున: ప్రారంభించడమే కాకుండా, చితికిపోతున్న చేనేత కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని భరోసా కల్పిస్తూ రైతులకు మాదిరిగానే రాష్ట్రములోని ప్రతి చేనేత కార్మికునికి 5 లక్షల ఉచిత భీమాను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్, మనకోసం పనిచేసే మంత్రి కేటీఆర్ మన చేనేతలకు దొరకడం మనం చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, జౌళి శాఖ అధికారులు, ఎంపీపీలు జడ్పీటీసీలు సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## కేసీఆర్ నియంత పోకడకు ఇది నిదర్శనం

- 5 లక్షల మంది అభ్యర్థులు పట్టుబడుతున్నా దొరకు నిద్ర మత్తు వదలడం లేదు
- ఎన్నికల్లో లబ్ధి కోసం హడావిడిగా బలవంతపు పరీక్షలు
- ప్రశ్నించిన నిరుద్యోగులపై అక్రమ కేసులు
- గ్రూప్–2 పరీక్ష వాయిదా నిరసనలపై వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల

**విశాల భారతి,వెబ్ డెస్క్:** టీఎస్పీఎస్సీ బోర్డును భ్రష్టు పట్టించింది చాలదన్నట్లు ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం హడావిడిగా బలవంతపు పరీక్షలు పెడుతున్నారని వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మండిపడ్డారు. ఈ మేరకు శనివారం ఆమె ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. గ్రూప్-2 పరీక్ష వాయిదాకు 5 లక్షల మంది అభ్యర్థులు పట్టుబడుతున్నా.. దొరకు నిద్ర మత్తు వదలడం లేదని విమర్శించారు. పరీక్షలు మరో 3 నెలలు వాయిదా వేయాలని ఎవరెంత మొత్తుకున్నా పట్టింపు లేనితనం కేసీఆర్ నియంత పోకడకు మరోసారి అద్దం పడుతుందని విమర్శించారు. తొమ్మిదేండ్లుగా ఉద్యోగాల భర్తీ పక్కన పెట్టి నిరుద్యోగులను ఉరికంభం ఎక్కించారని, ఇంటికో కొలువు ఇస్తానంటే నమ్మినందుకు తల్లి దండ్రులకు పుట్టెడు శోకాన్ని మిగిల్చారన్నారు. కొలువులు ఇయ్యండని రోడ్డు మీదికి వచ్చిన లక్షలాది

## లక్షితను చిరుతే చంపేసింది


**తేల్చిన ఫోరెన్సిక్ నిపుణులు**

**విశాలభారతి,తిరుపతి :** నెల్లూరు జిల్లాకు చెందిన లక్షిత అనే చిన్నారిని చిరుత హతమార్చిన ఘటన కలకలం రేపింది. తిరుమలకు కాలినడకన వెళుతుండగా లక్ష్మీనరసింహస్వామి గుడి వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. బాలిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్లితే శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో చిన్నారి లక్షిత కుటుంబ సభ్యులతో కలసి అలిపిరి మెట్ల మార్గంలో కాలినడకన శ్రీవారి దర్శనానికి బయలుదేరారు. రాత్రి 11 గంటలకు వారు లక్ష్మీనరసింహస్వామి గుడి వద్దకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులకు కాస్త ముందు నడుస్తున్న బాలికపై అకస్మాత్తుగా చిరుత దాడి చేసింది. కుటుంబసభ్యులు భయంతో పెద్దగా కేకలు వేయడంతో బాలికను అడవిలోకి ఈడ్చుకెళ్లింది. దీంతో బాలిక తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. శనివారం ఉదయం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలోనే బాలిక మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించగా చిన్నారి లక్షితను చంపింది చిరుతే అని తేలిపోయింది.

ఎస్వీ మెడికల్ కాలేజీ ఫోరెన్సిక్ విభాగం లక్షితను చంపేసింది చిరుతేనని చెప్పారు. రాత్రి చంపి శరీరంలోని భాగాలను చిరుత తిని వెళ్లిపోయిందని పోస్టుమార్టంలో తేలింది. ఆ తర్వాత రాత్రంతా ఉన్న శవాన్ని మరేదైనా జంతువు తిని ఉండొచ్చని ఫోరెన్సిక్ నిపుణులు భావిస్తున్నారు.

# రాహుల్ యూరప్ టూర్

**విశాలభారతి,న్యూఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. బహిష్కరణ వేటు తప్పించుకుని మళ్లీ సభలో అడుగుపెట్టిన రాహుల్ గాంధీ, మణిపూర్ అంశంపై మోడీ సర్కారుకు చెమటలు పట్టించారు. రాహుల్ స్పీచ్‌కు దేశం మొత్తం ఫిదా అయింది. ప్రధాని మోడీతో పోలిస్తే సోషల్ మీడియాలో అత్యధిక వ్యూవర్‌షిప్ రాహుల్ గాంధీకే దక్కింది. దాంతో సభను మోడీ సర్కారు బుల్డోజ్ చేసిన నైతిక విజయం తమకే దక్కిందని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.



ఇదిలా ఉంటే గత కొన్ని నెలలుగా తీరిక లేకుండా గడిపిన రాహుల్ గాంధీ యూరప్ టూర్ ఫిక్సైనట్టు తెలుస్తోంది. హాత్ సే హాత్ జోడో యాత్ర మొదలు కర్నాటక ఎన్నికల వరకు, ఆ తర్వాత ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇపుడు వెకేషన్ కోసం యూరప్ టూర్ ఫిక్స్ చేసుకున్నట్టు తెలుస్తోంది. సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు బెల్జియం, నార్వే, ఫ్రాన్స్ దేశాల్లో రాహుల్ పర్యటించనున్నారని తెలుస్తోంది. యూరోపియన్ యూనియన్ సభ్యులతో బ్రస్సెల్స్ లో సమావేశం అవుతారని సమాచారం. అలాగే ఫ్రాన్స్, బెల్జియంలో ప్రవాస భారతీయులతో భేటీ అవుతారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ఏడాది ఇది మూడో విదేశీ పర్యటన. చివరి సారిగా మేలో అమెరికాలో రాహుల్ గాంధీ పర్యటించారు. అమెరికా పర్యటన సందర్భంగా వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఇపుడు కూడా యూరప్ టూర్ లో ఎలాంటి సంచలనాలకు తావిస్తారో చూడాలి.

# మాజీ విద్యార్థి యువజన ఉద్యమ నేత పివి శ్రీనివాస్ హఠాత్మరణం

- **పీవీ శ్రీను మృతికి సిపిఐఎం సంతాపం**
- **భద్రాచలంలో పివి అంత్యక్రియలు**



**భద్రాచలం,విశాలభారతి:** ఆగస్టు 12 మంగళవారం. మాజీ విద్యార్థి ఉద్యమ నేత సిపిఐఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాచలం వాసి పివి శ్రీనివాస్ గుండెపోటుతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పివి శ్రీనివాస్ కి భార్య ఇద్దరు కుమార్తెలు కలిగి ఉన్నారు భార్య గుండి జ్యోతి ఉపాధ్యాయులుగా యుటిఎఫ్ నేతగా పనిచేస్తున్నారు.

భద్రాచలం నియోజవర్గంలో విద్యార్థి ఉద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసిన పివి శ్రీనివాస్ ఆ తర్వాత కాలంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేశారు అనంతరం డివైఎఫ్ఐ యువజన రంగంలో బాధ్యత నిర్వహిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా అనేక ఉద్యమాలు నిర్వహించారు.

సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా హైదరాబాదులో బాధ్యతలు నిర్వహించే క్రమంలో బషీర్బాగ్ కాల్పుల ఉద్యమంలో ముందుండి పోరాడి పోలీస్ లాఠీ దెబ్బలకు సైతం గురై గాయాల పాలయ్యారు.

భద్రాచలం మన్యంలో పుట్టి వామపక్ష విద్యార్థి ఉద్యమం వైపు ఆకర్షితులైన పివి శ్రీనివాస్ భద్రాచలం ఏజెన్సీలో విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు.

విద్యార్థి ఉద్యమంలో ఉన్నప్పుడే పార్టీ కుటుంబానికి చెందిన తోటి ఉద్యమకారిణి గుండి జ్యోతిని ప్రేమ వివాహం చేసుకున్న పీవీ పార్టీ అవసరాల నిమిత్తం ఖమ్మం హైదరాబాద్ ప్రాంతాలకు తరలి వెళ్లి ప్రజాతంత్ర బాధ్యతలు నిర్వహించారు. ప్రధానంగా భద్రాచలం ఏజెన్సీలో విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడంలో పివి శ్రీనివాస్ కీలకపాత్ర పోషించారు. విద్యార్థి ఉద్యమ అనంతరం యువజన రంగంలో కూడా పీవీ అనేక రకాల పోరాటాలు నిర్వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి గాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగాను బాధ్యత నిర్వహించి అనేక రకాల పోరాటాలను నిర్వహించారు. పివి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసే కాలంలోనే నాటి చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన బషీర్బాకు ఉద్యమంలో పీవీ శ్రీనివాస్ అగ్రభాగా నిలిచి పోరాడారు ఆ పోరాటంలో లాఠీ దెబ్బలకు సైతం గురయ్యారు. తర్వాత కాలంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా సుదీర్ఘకాలం పనిచేశారు భద్రాచలం మన్నెల్లో పుట్టి అనేక రకాల ఉద్యమాలు నిర్వహించి విద్యార్థి యువజన నాయకుడిగా ఎదిగి రాష్ట్ర బాధ్యతలలో సైతం తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న పివి శ్రీనివాస్ మరణం పట్ల భద్రాచలం పట్టణానికి చెందిన వామపక్షవాదులు శ్రేయోభిలాషులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నేడు ఉదయం 11 గంటలకు పివి శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించనున్నామని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

**పివి శ్రీనివాస్ మృతికి సిపిఐఎం సంతాపం**

విద్యార్థి ఉద్యమ మాజీ నేత పివి శ్రీనివాస్ మరణానికి సిపిఐఎం భద్రాచలం నియోజకవర్గ కమిటీ సంతాపాన్ని ప్రకటించింది. ఈ మేరకు పార్టీ నియోజకవర్గ మచ్చా వెంకటేశ్వర్లు కో కన్వీనర్ కారం పుల్లయ్యలు తమ సంతాపాన్ని తెలియజేశారు నేడు భద్రాచలం పట్టణంలో పీవీ శ్రీనివాస్ భౌతిక గాయానికి పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించనున్నామని వారు తెలియజేశారు. ప్రజాతంత్ర ఉద్యమంలో అనేక సంఘాలు రంగాలలో సుదీర్ఘకాలం పనిచేసిన పివి శ్రీనివాస్ మృతి పార్టీకి ఆయన కుటుంబానికి తీరని లోటు అని మచ్చ వెంకటేశ్వర్లు కారం పుల్లయ్యలు అన్నారు.

ఈ సందర్భంగా ఆయనతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. పివి శ్రీనివాస్ గుర్తుతో ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు పివి శ్రీనివాస్ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.సంతాపం తెలిపిన వారిలో సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక ఎలమంచిలి వంశీకృష్ణ సున్నం గంగా పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు లీలావతి తదితరులు వారి సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.



# ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫీసులో ఉచిత కంటి వైద్య శిబిరం

సమావేశంలో మాట్లాడుతున్న బందు వెంకటేశ్వరరావు

**భద్రాచలం,విశాలభారతి:** భద్రాచలం లోని పాత LIC ఆఫీసు రోడ్డు లోని ఆల్ పెన్షనర్స్ అసోషియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం లో ది.14.08.2023 సోమవారం ఉదయం 10. గంటలనుండి 1.00.గంటవరకుశరత్ మాక్సీ విజన్ కంటి ఆసుపత్రి వైద్యుల చే కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని. అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని కంటి పరీక్షలు నిర్వహించి కేటరాక్ట్ ఉన్నటువంటి వారిని ఆసుపత్రి వారు వారి స్వంత వాహనం లోతీసుకువెళ్ళి ఆపరేషన్లు చేసి తీసుకువస్తారనీ. ఉచితంగా మందులు. ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పస్తారనీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు (పెన్షనర్స్) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, కోల్ మైన్ పెన్షనర్స్. హెల్త్ కార్డులు కలిగిన వారందరూ అర్హులు. గావున కంటి శిబిరంకు వచ్చునపుడు తప్పని సరిగా హెల్త్ కార్డులు తీసుకు రావాలని ఆల్ పెన్షనర్స్ అషో సి యేష న్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు. తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాకార్యదర్శి KSLV ప్రసాద్. కోశాధికారి D. కృష్ణ మూర్తి.నాళం సత్యనారాయణ.గౌరవ అధ్యక్షులు Y. మంగయ్య. బదరీ నాథ్. కిషన్ రావు. కన్నయ్య లాల్. రాంబాబు. .దుర్గా ప్రసాద్ T. శివ ప్రసాద్.సుబ్బయ్య చౌదరి మాది రెడ్డి రామ్మోహన్ రావు.అక్కయ్య.చుక్కా రాంబాబు.ఏటకాని సత్య నారాయణ.ఐ. వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్,విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి విగ్రహం దగ్గరనుండి కోర్టు సెంటర్ మీదుగా.. తొర్రూరు బస్టాండ్ దగ్గర నుండి ఎమ్మార్వో సెంటర్ వరకు టపాసులు పేలుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు విజయ్ సారది రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి మా అంతం చూసిన స్వాతంత్రోద్యమ పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతోమంది యువకిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని అన్నారు. నాటి నుంచి నేటి వరకు 87 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను, మీడియాను చూసి రాష్ట్ర ప్రభుత్వం జంక్కుతుందని పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా అనుమతించవద్దని విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆకుల రంజిత్ ప్రభుత్వ విద్య బలోపేతం అయ్యేంత వరకు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, బంధు మహేందర్, మేక వెంకటేష్, వికాస్,సాయి కుమార్, ఇందు, బిందు, రాంబాబు, సందీప్, తోకల ఉదయ్, తండా సందీప్, అశోక్, హర్ష, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల చట్టం ఏం చెబుతుంది...?

లీగల్ సందేహాలు

వినియోగదారుల చట్టం2019, మారుతున్న కాలానుగుణంగా వినియోగదారుల దృష్ట్యా ఈ చట్టాన్ని రూపొందించారు. సెక్షన్ 1(4) ప్రకారం ఈ చట్టం "వస్తువులు మరియు సేవలకు వర్తిస్తుంది". వినియోగదారుడు ఒక వస్తువును కోనుగోలు చేసిన, ఏదైనా సేవలను వినియోగించుకున్న క్రమంలో ఏదైనా నష్టం కలిగినప్పుడు,వినియోగదారుడు సంబంధిత వినియోగదారుల ఫోరమ్ నందు సెక్షన్ 35 ప్రకారం కేసును నమోదు చేసి నష్ట పరిహారం కోరవచ్చు. వినియోగదారుల రక్షణ (వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్) నియమాలు, 2020. రూల్ 7 ప్రకారం రూ॥ కోటి వరకు జిల్లా వినియోగదారుల ఫోరంలో, రూ॥ 10 కోట్ల వరకు రాష్ట్ర వినియోగదారుల ఫోరంలో, రూ॥ 10 కోట్లకు పైగా జాతీయ కమిషన్ లో తగు కోర్టు ఫీజు చెల్లించి కేసు నమోదుచేయచ్చు. సెక్షన్ 2(7) వినియోగదారుడంటే ఎవరనీ, సెక్షన్2(9) వినియోగదారుడికి ఉన్న హక్కులు ఏమిటనీ, సెక్షన్ 2 (11) లోపమంటే ఏమిటనీ, సెక్షన్ 2(21) వస్తువులంటే ఏమిటనీ, సెక్షన్ 2(41) సర్వీస్ గురించి చెబుతుంది.సెక్షన్ 36 (2) వినియోగదారుడు నమోదు చేసిన కేసును 21 రోజుల్లోగా స్వీకరించి, వారి వాదనలు వినకుండా కేసును రిజెక్ట్ చేయకూడదని చెబుతూ, ఒకవేళ నిర్ణిత గడువులోగా ఫోరమ్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే ఆ కేసును ఫోరమ్ ఆమోదించినట్లనీ చెబుతుంది. సెక్షన్ 69 ప్రకారం సమస్య ఉత్పన్నమైన నాటి నుండి రెండు సంవత్సరాల లోపు కేసును ఫోరమ్ లో వేయాలి. ఒకవేళ రెండు సంవత్సరాలు దాటితే సరైన కారణాలు చెబుతూ, సంబంధిత ఫోరంలో కేసును నమోదు చేయాలనీ సెక్షన్ 34 చెబుతుంది. సెక్షన్ 22 శోధన,జప్తు గురించి సి.ఆర్.పిసి.1973 ను అనుసరించలాని చెబుతుంది. జిల్లా వినియోగదారుల ఫోరం ఇచ్చిన తీర్పును స్టేట్ ఫోరంలో సవాలు చేయాలంటే తీర్పు వెలువడిన 45 రోజుల్లో అప్పీలును దాఖలు చేయాలని చెబుతుంది. స్టేట్ ఫోరం ఇచ్చిన తీర్పును జాతీయ కమీషన్లో అప్పీల్ వేయాలంటే సెక్షన్ 51 ద్వారా 30 రోజుల్లో దాఖలు చేయాలి. సెక్షన్ 38 ప్రకారం కేసును సాధ్యమైన మేరకు 3 5 నెలల లోపు కేసును పూర్తి చేయాలి లేకపోతే ఆలస్యానికి సరైన కారణాలు చెబుతూ కేసును పూర్తి చేసి తీర్పును వెలువరించాలి.



**రాచకొండ ప్రవీణ్ కుమార్**
న్యాయవాది-వరంగల్
94913 69109




# చిరుత దాడి లో మృతి చెందిన బాలిక కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టి టి డి

**తిరుపతి,విశాలభారతి:**

తిరుమల నడక దారిలో శుక్రవారం రాత్రి చిరుత దాడికి గురై మరణించినట్టు భావిస్తున్న చిన్నారి లక్షిత కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఘటనకు దారి తీసిన పరిస్థితులపై శనివారం సాయంత్రం అధికారులతో ఆయన మాట్లాడారు.లక్షిత మృతదేహం లభించిన ప్రాంతాన్ని అధికారులతో భూమన పరిశీలించారు. జూన్ 22న ఇలాంటి ఘటనే జరిగిన నేపథ్యంలో భక్తుల భద్రత విషయంపై తితిదే ఇప్పటికే అనేక జాగ్రత్తలు తీసుకుందన్నారు. అటవీ, పోలీస్, తితిదే అధికారులతో చర్చించి భద్రతా పరమైన ప్రతిపాదనలు చేస్తే తితిదే ఖర్చుతో ఏర్పాటు చేస్తామని చెప్పారు. అటవీ సంరక్షణ చట్టాలు సమర్థంగా అమలు జరుగుతున్నందువల్ల వన్య ప్రాణుల సంఖ్య కూడా పెరిగిందని, భక్తులు వీటి బారిన పడకుండా ఎలా రక్షణ కల్పించాలనేదే తితిదేకి ముఖ్యమన్నారు. బాలిక కనిపించడం లేదన్న సమాచారం అందిన వెంటనే తితిదే అటవీ, పోలీస్, విజిలెన్స్, ప్రభుత్వ అటవీ శాఖ అధికారులు, సిబ్బంది అడవిలో గాలింపు చేపట్టారని తెలిపారు.ఇందులో ఎవరి నిర్లక్ష్యం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బాలిక కుటుంబాన్ని తితిదే తరపున ఆదుకుంటామని చెప్పారు. చిన్న పిల్లలతో నడక మార్గంలో తిరుమలకు వచ్చే తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో పిల్లలను పక్కకు వదలొద్దని విజ్ఞప్తి చేశారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చెయ్యాలి

**కరోనా ప్రభావ పరిస్థితుల్లో అనేక ఇబ్బందులుపడ్డ విద్యవ్యవస్థ, గత రెండు సంవత్సరాలుగా అకడమిక్ ఇయర్ అస్తవ్యస్తంగా సాగింది. అది క్రమంగా మళ్ళీ గాడిలో ఇప్పడే పడుతుంది.ఈ అకడమిక్ ప్రారంభంతో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ లాంటి ఉన్నత విద్యలోకి లక్షలాది విద్యార్థులు అడుగిడుతున్నారు.ఇప్పటికే దోస్త్ పక్రియ దాదాపు పూర్తి అయ్యింది, ఇంజనీరింగ్ అడ్మిషన్స్ ప్రక్రియ చివరి దశలో ఉంది. పీజీ విద్యార్థులు రిజల్ట్ కోసం ఎదురుచూస్తున్నారు.**




ఉన్నత విద్యను అభ్యసించే బిసి, ఎస్సీ, ఎస్టీ లాంటి మెజార్టీ విద్యార్థులు ప్రభుత్వం అందించే పీజు రియింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ పై ఆధారపడి చదువుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం గత రెండు,మూడేళ్ళుగా విద్యార్థులకు చెల్లించాల్సిన దాదాపు రూ.5,000 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో పెట్టింది. దీంతో 15 లక్షల మంది విద్యార్థులకు పైగా అవి ఎప్పుడు రిలీజ్ అవుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో ఏటా సుమారు 12.5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ స్టూడెంట్లకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకు రూ.2,400 కోట్లు అవసరమవుతాయి. 2019-20 అకడమిక్ ఇయర్ కు సంబంధించి ఇప్పటికీ రూ.800 కోట్లు బకాయిలు ఇవ్వాల్సి ఉంది. 2020-21 అకాడమిక్ ఇయర్ లో నైతే 2 వేల 300 కోట్లలో ఒక్క రూపాయిని ప్రభుత్వం చెల్లించలేదు. 202122 పరిస్థితి అదే విధంగా ఉంది. అధికారులు స్టూడెంట్లకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ శాంక్షన్ చేసేస్తు,టోకెన్లు జారీ చేస్తున్నా అకౌంట్లలో మాత్రం డబ్బులు పడటం లేదు. మొత్తం రెండేండ్లకు కలిపి రూ.3,100 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని, అత్యధికంగా బీసీ సంక్షేమ శాఖలో ఉన్నాయని అధికారిక లెక్కలే చెబుతున్నాయి. ఇటీవల నూజివీడు రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటిలో చదువుతున్న దాదాపు వేయి మంది ఇంజనీరింగ్ విద్యార్థులు తెలంగాణా ప్రభుత్వం ఫీజు చెల్లించకపోవడంతో సర్థిపికెట్లు కూడా పొందలేక, ఉద్యోగాలకు దరఖాస్తు చేయకలేక నరకయాతన పడ్డ దుస్థితి దాపురించింది. కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో గులాబీ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏనాడు సకాలంలో ఫీజులు చెల్లించిన చరిత్ర లేదు. ఫలితంగా ఏటా స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెక్కిరిస్తూనే ఉన్నాయి.

బకాయిలు చెల్లించకపోవడంతో చదువులు అయిపోయినా కాలేజీ మేనేజ్‌మెంట్లు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయి. బకాయిలు చెల్లిస్తేనే, సర్టిఫికెట్లు ఇస్తామని పదే పదే తిప్పుతున్నాయి. దీంతో డబ్బుల్లేక చాలామంది స్టూడెంట్ల పేరెంట్స్ అప్పులు చేసి చెల్లించి సర్టిఫికెట్లను తీసుకుంటున్న దాఖలాలు కోకొల్లలు. ఇక అప్పులు చేసే స్థోమత లేని వారు ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు కాలేజీలోనే వదిలేసి తమ చదువులను అర్ధాంతరంగా పేద,మధ్యతరగతి విద్యార్థులు ఆపేస్తున్నారు. చదివించాల్సిన బాధ్యత గల ప్రభుత్వం క్రమంగా విద్యా నుంచి దూరంగా గెంటివేస్తుంది. మరోవైపు ప్రభుత్వం నుంచి బకాయిలు రాక ప్రైవేట్ కాలేజీలు సైతం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. నిర్వహణ భారంతో దాదాపు 300 కాలేజీలు మూతబడినట్లు యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. ఇది కాక వేల సంఖ్యలో ప్రభుత్వ స్కూల్స్ ను కెసీఆర్ సర్కార్ మూసివేసింది. తమ వ్యక్తిగత మూఢ నమ్మకాలు,అంధ విశ్వాసాల కోసం ఉన్న బిల్డింగ్స్ కొలగొట్టి,కొత్త రాజ భవనాలకై వేలకోట్ల రూపాయల ప్రజాధనంను దుర్వినియోగానికి పాల్పడుతూనే మారోపక్క విద్యరంగాన్ని అభివృద్ధి చేశామని నిసిగ్గుగా ప్రకటిస్తుంది.

సమాజం సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా, సంస్కృతి పరంగా ఉన్నస్థితి నుంచి ఉన్నంత స్థితికి చేరుకోవాలాంటే విద్యావ్యవస్థ ప్రధాన కారణం. అదేవిధంగా పేద,మధ్యతరగతి జీవుల బతుకులను మార్చే శక్తివంతమైన ఒకే ఒక్క ఆయుధం విద్య.ఆ విద్య వ్యవస్థను కెసీఆర్ సర్కార్ క్రమంగా నీరుకారుస్తు, నిర్వీర్యం చేస్తుంది. ఫలితంగా భవిష్యత్తు అందకారమయ్యే ప్రమాదం ఉంది. కావున విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలి. లేనియెడల రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పేద,మధ్యతరగతి విద్యార్థులను విద్యకి దూరం చేసిన పరిస్థితులను పల్లెపల్లెన వివరించి తగిన గుణపాఠం చెప్పితీరుతాం.



**గడ్డం శ్యామ్**
PDSU రాష్ట్ర ఉపాధ్యక్షులు
9908415381




# తెలంగాణలో వర్షం..!

**హైదరాబాద్,విశాలభారతి:**

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. సూర్యుడి భగభగలతో కొన్ని రోజుల నుంచి హైదరాబాద్ తో సహా పలు జిల్లాల్లో ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారు. దాంతో వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. బంగాళాఖాతంలో ఏర్పడ ఉపరితల ఆవర్తనంతో రాష్ట్రంలో మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. దీంతో రాగల మూడు రోజుల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీవర్షలు, సాధారణ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

జూలైలో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసిన తర్వాత.. ఆగస్టు నెలలో ఎలాంటి వర్షాలు లేవు. దాంతో రైతులు పొలం పనులు చేసుకున్నారు. పైగా భానుడు కూడా మండిపోతున్నాడు. దీంతో గత కొద్దిరోజులుగా ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. శనివారం ఉదయం నుంచీ వాతావరణం చల్లబడడం.. పైగా చల్లగాలులు వీచడంతో నగర వాసులు ఉల్లాసంగా గడుపుతున్నారు. అలాగే వీకెండ్ కావడంతో నగర వాసులు బయటకు వచ్చి ఎంజాయ్ చేస్తున్నారు.

**హైదరాబాద్ లో వర్షం**

హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. నాంపల్లి, సికింద్రాబాద్, మలక్ పేట, భరత్ నగర్, మాదాపూర్, టోలి చౌకి, కుత్బుల్లాపూర్, హైదర్ నగర్, కూకట్ పల్లి, పంజాగుట్ట ప్రాంతాల్లో వర్షం కురిసింది. శనివారం వీకెండ్ కావడంతో పాటు సెలవు దినంతో రోడ్లపైకి జనాలు అంతగా రాలేదు. కొన్ని ప్రాంతాల్లో జనం బయటకు రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కాసేపు వాహనదారులు ఇబ్బంది పడ్డారు.



## మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భద్రసేన గౌడ్

**మహబూబాబాద్,విశాలభారతి:**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమర వేణు నర్సాగౌడ్, జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో భద్రసేన గౌడ్ ను సంఘ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలని గౌడ కులస్తులకు అన్ని విధాలుగా మేలు జరిగేలా పోరాడుతామన్నారు.



## ఎం.జె డెంటల్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

**పాలేరు,విశాలభారతి:** ఆరోగ్యమైన జీవితానికి దంతాల పరిశుభ్రత అవసరమని దంత వైద్య నిపుణులు బి.మహేష్ అన్నారు. మరిపెడ బంగ్లా ఎం.జే డెంటల్ హాస్పిటల్ వారిచే ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వివిధ రకాల పంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటి నొప్పి, వంకర, ఎత్తు, పుచ్చిన, కదిలే లేక చీము కారు దంతాలకు సరైన చికిత్స ఉచిత కన్సల్టెన్సీ తో అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.మహేష్ ,గ్రామ ప్రజలు,సర్పంచ్ విరబోయిన మౌనిక శ్రీనివాస్ పాల్గొన్నారు.



## 'గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:**గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును ఈ నెల చివరి నాటికి పొడిగించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్‌కారత్ డిమాండ్ చేశారు. నిరుపేదలందరికీ న్యాయం చేసేలా అవకాశం కల్పించాలని, ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామేల్, ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కారత్ డిమాండ్ చేశారు.తుర్కయంజాల్ రాగన్నగూడలోని కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు కేవలం మూడు రోజులే ఇవ్వడం వల్ల వేలాదిమంది నష్టపోతున్నారని అన్నారు. దరఖాస్తుతో పాటు అనేక సర్టిఫికెట్లు జత చేయాల్సి ఉన్నందున వాటిని సమకూర్చుకోలేక పోతున్నట్లు తెలిపారు. ఈ పథకం నిరంతర ప్రక్రియ అని మంత్రులు చెబుతున్నప్పటికీ కిందిస్థాయిలో అధికారులు దరఖాస్తులు తీసుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దరఖాస్తు గడువు పెంచాలని సూచించారు.నాయకులు ఇల్లూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యవర్తుల జోక్యం వలన నిజమైన లబ్ధిదారులు

- **డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పొందలేకపోతున్నారు. అలవాల రాజా పెరియర్**

**భద్రాచలం,విశాలభారతి:**స్థానిక మనుబోతుల చెరువులో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు గత ఐదు రోజుల నుండి నిరసన దీక్షలు చేస్తున్నమని లబ్ధిదారుడు అలవాల రాజా పెరియర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్నప్పటికీ దేశంలోని పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని, ఈ 75 సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల నిర్మాణం కోసం అనేక ప్రత్యేక పథకాలు ప్రకటించినప్పటికీ లక్ష్యాలను దించడంలో ప్రభుత్వాలు ముందడుగు వేయలేకపోయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పేదల ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తాము అని హామీ ఇచ్చిన ప్రభుత్వం పేద ప్రజలకి ఇల్లు నిర్మించి ఇవ్వడంలోనూ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసే విషయంలోను విఫలం అయ్యారని, నిర్మాణం పూర్తయిన ఇళ్ల కేటాయింపులలో అవకతవకలు నిర్మాణ నాణ్యత లోపాలలో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం వలన పథకం యొక్క అసలు లక్ష్యం దెబ్బతిన్నదని, రాజకీయ నాయకుల, దళారుల, మధ్యవర్తుల జోక్యం వలన నిజమైన అభ్యుదారులు ఇల్లు పొందలేకపోతున్నారని ఆవేదనతో భద్రాచలంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు ఎవరి జోక్యం లేకుండా నేరుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆగస్టు 15న లబ్ధిదారులు తీసుకుని నిర్ణయానికి ప్రభుత్వమే బాధ్యత ఇస్తుందని,పేద డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు చేస్తున్న పోరాటానికి రాజకీయ ప్రజాసంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలవాలరాజా పెరియార్, తెల్లం సమ్మక్క, మేకల లత, కొచ్చర్ల కుమారి, గద్దల కృష్ణవేణి, మిర్యాల రమాదేవి, కొప్పుల నాగమణి, గుండె సుహాసిని, బానోతులక్ష్మి, కృష్ణవేణి, ఇల్లందుల హేమలత, మేరీ, సమత, స్వప్న, గట్టు కాంతారావు, హనుమంతు, పెదబాబు, బాబా, పద్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య

- **ప్రియదర్శిని**
- **బిఎస్పి నాయకులు ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు**






**నార్కట్ పల్లి,విశాలభారతి:** బిఎస్పీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రియదర్శిని మేడి అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని 5.75లక్షల అభ్యర్థుల ప్రక్షాళ సత్యాగ్రహ దీక్ష చేస్తున్న సందర్భంగా బీఎస్పీ నాయకులు పాల్గొనకుండా నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లకి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రియదర్శిని మేడి ని పోలీసులు ఇంటివద్ద ముందస్తు అరెస్ట్ చేసి నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రియదర్శిని మాట్లాడుతూ గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని ఆర్ ఎస్ ప్రవీణ్ దీక్ష చేస్తుంటే తెలంగాణ ప్రజలు విద్యార్థులకు జరగబోయే మోసాలు తెలిసిపోతుందని బిఆర్ఎస్ ప్రభుత్వం భయపడి డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని హౌస్ అరెస్ట్ చేసిన కూడా చేపట్టిన సత్యాగ్రహం దీక్ష ఆగదని హెచ్చరించారు. చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, జిల్లా ఈసీ మెంబర్ గ్యార మారయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జన్మదినాలు సామాజిక సేవకు నాందిగా మారాలి

**జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్**

తొర్రూరు,విశాలభారతి:జన్మదినాలు సామాజిక సేవకు నాందిగా మారాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు.సీనియర్ జర్నలిస్టు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ జన్మదిన వేడుకలు స్నేహితులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించారు.కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.ఎంత కాలం బతకమన్నది ముఖ్యం కాదని ఎంతమంది హృదయాల్లో చోటు సంపాదించుకున్నామన్నది ముఖ్యమని తెలిపారు.
జన్మదినం ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని, ఆ రోజును ఉత్తమంగా తీర్చిదిదుకోవాలని కోరారు. 100 ఏళ్ల జీవిత ప్రయాణంలో వెయ్యేళ్లకు సరిపడా మంచి పేరు సాధించాలని కోరారు. ఫోర్త్ ఎస్టేట్ గా పేరొందిన జర్నలిస్టులు సమాజ మార్పుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు దూలం శ్రీనివాస్, స్థానికులు రాయిశెట్టి వెంకన్న, యాకేందర్, జర్నలిస్టులు దేవరకొండ కృష్ణ ప్రసాద్, లకావత్ యాదగిరి నాయక్, గజ్జెల వినోద్ రెడ్డి, గిరికత్తుల శ్రీనివాస్, కొయ్యడ సాంబశివ, బంజాల శ్రీకాంత్, మేరుగు రమేష్, కొండం అశోక్ రెడ్డి, ఆడెం కృష్ణ, సీహెచ్ రాము, జిలుకర రాజు, సాదు సుమన్ , బోలగాని రవి,నిమ్మల రవి, రామ్మూర్తి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎటపాక నూతన తాసిల్దార్ ను కలిసిన గుండాల ఎంపీటీసీ

**గొంగడి వెంకటరామిరెడ్డి**

**భద్రాచలం,విశాలభారతి:**అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం నూతన తాసిల్దారుగా ఎంపికైన పృధ్వి కి పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మరియు పురుషోత్తపట్నం రైతులు కలవడం జరిగింది ప్రస్తుత డిప్యూటీ తాసిల్దార్ గా పని చేస్తున్న పృధ్వి నీ ఎటుపాక తాసిల్దార్ కార్యాలయంలో బాగా పనిచేసిన అనుభవం ఉన్నందున ప్రభుత్వం గుర్తించి తాసిల్దార్ బాధ్యతలను పృధ్వి కి అప్పగించడం పట్ల ఎటపాక మండల ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎటపాక మండలంలో ఉన్న పలు సమస్యలను తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, మోర్తాల రామిరెడ్డి, ఆర్తి మల్ల రామచంద్రరావు, బారెడ్డి లక్ష్మారెడ్డి, బారెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## రెగ్యులరైజేషన్ కోసం అంబేద్కర్ విగ్రహానికి వినతి

**మఠంపల్లి,విశాలభారతి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందించిన సెకండ్ మరియు ఈసీ ఏ.యన్.ఎమ్ లు నిరసన వ్యక్తం చేసి ధర్నా చెప్పట్టారు.. గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపటం సబము కాదన్నారు.. మాకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి అలవెన్స్ కల్పించలేదు. కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తమ కుటుంబాలను వదిలి సేవలు అందించామన్నారు .అదే విధంగా మారుమూల ప్రాంతాలలో కూడా విజయవంతంగా సేవలు పూర్తి చేశాము అయినా సరే మాపై ప్రభుత్వం మందకూడిగా ఉందని సీఎం కెసిఆర్ వెంటనే రెగ్యులర్ చేయాలని వాపోతున్నారు..గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎం పి హెచ్ ఏ నోటిఫికేషన్ విడుదల చేయడం అన్యాయమని కాంట్రాక్టు వైద్య సిబ్బందిని అందరినీ రెగ్యులరైజ్ చేసిన తర్వాతనే మిగతా పోస్టులకు నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని అప్పటివరకు నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు తమకు ఇలాంటి నోటిఫికేషన్ వద్దు రెగ్యులరైజే చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె ఉధృతం చేస్తామనిఆవేదన వ్యక్తం చేశారు.



## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**పురం సంతోష్**

**నకిరేకల్,విశాలభారతి:**వైశ్యులలో ఉన్న పేదల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించాలని మన టిఆర్ఎస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆంధ్ర తెలంగాణ ఎంపీ ఎమ్మెల్యే సెలక్షన్ కమిటీ చైర్మన్ పురం సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. వైశ్యుల కులవృత్తి అయిన వ్యాపారం లోకి ఇతర కులస్తుల రావడం వల్ల వైశ్యుల జీవనోపాధి దెబ్బ తిని ఎటు పాలు పోనీ స్థితిలో వైశ్యులు ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు పేరుకే అగ్రకులం కానీ పేదల సంఖ్యనే ఎక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మన టిఆర్ఎస్ పార్టీ ఆర్యవైశ్యులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు.




## కురవి మండలంలో వీ.ఆర్.ఏల నియామకాల్లో ఇష్టారాజ్యం

- **వయసు దాటకముందే వారసులకు తహశీల్దార్ ఆర్డర్లు**
- **చేతులు మారిన కాసుల వర్షం**

మహబూబాబాద్, విశాల భారతి:మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో వీఆర్ఏల పదోన్నతుల విషయంలో వారసులకు ఎలాంటి నిబంధనలు లేకుండానే గతంలో పని చేసిన తహశీల్దార్ అక్రమాలకు ఆశపడి వీ.ఆర్.ఏ ల తల్లిదండ్రులు బతికి ఉండగానే కాసుల కోసం ఆర్డర్లు ఇవ్వడం జిల్లాలో చర్చనీయంగా మారింది. కురవి మండల కేంద్రంతో పాటు అయ్యగారి పల్లి గ్రామం, బలపాల గ్రామం, కురవి గ్రామం అక్రమంగా ఆర్డర్లు ఇచ్చారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత మూడు సంవత్సరాల క్రితం కురవి తహశీల్దార్ గా పని చేసిన వారు ఈ ఆర్డర్లకు అక్రమంగా శ్రీకారం చుట్టారని.. అలా అక్రమ ఆర్డర్లు సృష్టించి కురవి మండల కేంద్రంతో పాటు పలువురు ప్రమోషన్లు పొందినట్లు సంబంధించి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కురవి మండల కేంద్రంతో పాటు పలు గ్రామంలోని వీ.ఆర్.ఏల అక్రమ నియామకాలు ఎలా పొందుతారని జిల్లా ఉన్నతాధికారులతో పాటు కలెక్టర్ కి సంబంధిత ఆధారాలతో ఫిర్యాదు చేస్తునట్లు సమాచారం. ఆ అక్రమ దందాకు సోషల్ మీడియా పెరుతో జోకుడు జోకుతూ... అధికారులు.. ప్రజా ప్రతినిధులు అంతా నా కను సన్ననలోనే ఉన్నారంటూ ఉంకదంపుడూ.. ముచ్చట్లు. ఈ అక్రమ నియామకాలు కురవి హెడ్ క్వార్టర్ లో నలుగురు వీఆర్ఏలు ఉన్నారని సమాచారం.



## లింగస్వామి కుటుంబాన్ని పరామర్శించి కుంభం

**వలిగొండ,విశాలభారతి:** వలిగొండ మండలంలోని నాతాలగూడెం గ్రామానికి చెందిన యువరైతు జట్ట లింగస్వామి శుక్రవారం విద్యుత్ షాక్ తో మరణించడంతో ఆ కుటుంబాన్ని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి ఓదార్చి సానుభూతి తెలియజేశారు.ఆ కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ బోళ్ల శ్రీనివాస్. సర్పంచ్ ఉల్లి పే మల్లేశం.. ఎంపీటీసీ మోటే నరసింహ నాయకులు కంకల కిష్టయ్య బత్తిని లింగయ్య సహదేవ్ ఉదగిరి భాస్కర్. కాసుల వెంకన్న కొండూరు సాయి మోటి లింగస్వామి సంజీవ తదితరులు పాల్గొన్నారు



## తుమ్మల నరసయ్య పార్థివ దేహంపై పుష్పగుచ్చం పెట్టి నివాళులర్పించిన ఎంపీ ఎమ్మెల్యే

**వలిగొండ,విశాలభారతి:** శుక్రవారం గుండె పోటుతో మరణించిన వలిగొండ మండల ఎక్స్ యంపిపి నర్సాయిగూడెం గ్రామం మాజీ సర్పంచ్ తుమ్మల నరసయ్య మృతి పట్ల భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తుమ్మల నరసయ్య పార్థిహ దేహం పై పుష్పగుచ్చాము పెట్టి ఘనంగా నివాళులర్పించారు .వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చింతల వెంకటేశ్వర్ రెడ్డి రామాంజనేయులు గౌడ్ శివరాజ్ గౌడ్. తుమ్మల యుగంధర్ రెడ్డి పలుసం సతీష్ బెలిదే నగేష్ జెడ్పిటిసి వాకిటి పద్మ




అరురు సర్పంచ్ చిట్టేడి జయమ్మ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# దూకుడు పెంచిన కాంగ్రెస్ నేత 'కాట'

- **నియోజకవర్గంలో కొనసాగుతున్న దళిత బంధు నిరసనలు**
- **ఉత్సాహంగా పాల్గొంటున్న కాంగ్రెస్ శ్రేణులు, దళితులు**

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ దూకుడు పెంచారు. గత వారం నుంచి దళిత బంధు నిరసన కార్యక్రమాలతో ఆయన నిత్యం బిజీ బిజీగా ఉన్నారు. దళిత బంధు పథకాన్ని అర్హులైన దళితులందరికీ ఇవ్వకుండా కేవలం గులాబీ కార్యకర్తలకు అందిస్తున్నారని, కొందరికే కాకుండా దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. తమ నేత ఒక్కసారిగా దూకుడు పెంచడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, భారీ ర్యాలీలతో హోరెత్తిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కెసిఆర్ కు వ్యతిరేకంగా, అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేస్తున్న నినాదాలతో దద్దరిల్లుతున్నాయి. దళితుల పక్షాన పోరాడుతూనే నిత్యం ప్రజల్లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కాట శ్రీనివాస్ గౌడ్ ముందుకు సాగుతున్నారు. నిరసన కార్యక్రమాలలో తనదైన శైలిలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ క్యాడర్లో జోష్ నింపుతున్నారు.

**బీరంగూడలో నిరసన ర్యాలీ, రాస్తారోకో..**

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేపడుతున్న దళిత బంధు నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం ఏడవ రోజు అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో నిరసన ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేపట్టారు. అనంతరం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీరంగూడ మండే మార్కెట్ నుండి శివాలయం చౌరస్తా రోడ్డు వరకు మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీ కార్యక్రమంలో కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్లు సుధాకర్ గౌడ్, వడ్డె కృష్ణ, నర్సింగ్ రావు, అశోక్ ముదిరాజ్, మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, కౌన్సిలర్లు లావణ్య శశిధర్ రెడ్డి, సునీత, మున్నా, కోశాధికారి సుధాకర్ యాదవ్, జనరల్ సెక్రటరీలు ఎండి సలీం, కుమారి మహేష్, రమేష్ యాదవ్, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ఛైర్మెన్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ప్రవీణ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్, నాయకులు రవీందర్, ప్రకాష్, ఉమా శంకర్, సత్యనారాయణ, మల్లేష్ గౌడ్, లక్ష్మణ్, విజయ్, మహేష్ గౌడ్, సతీష్, ఎల్లయ్య, గోపాల్ రెడ్డి, మల్లేష్, మైపాల్ రెడ్డి, బిక్షపతి, ఈశ్వర్ రెడ్డి, శ్యామ్ రావు, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, బెంజమిన్, సిద్దు రాములు, తదితరులు పాల్గొన్నారు.





# 'డబుల్' ధర్నాకు తరలిన బీజేపి నాయకులు

**పటాన్ చెరువిశాలభారతి :** పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి నేతృత్వంలో శనివారం ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి రామచంద్రపురం పట్టణం నుండి బీజేపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బయలుదేరి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, దుబ్బాక నియోజకవర్గం పాలక్ డాక్టర్ సి. అంజి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని వాగ్దానం చేసిన కెసిఆర్ విఫలయ్యారని విమర్శించారు. కట్టిన డబుల్ బెడ్రూంలు కేటాయించగపోగా, గృహలక్ష్మి పథకం పేరుతో మరో మోసానికి పాల్పడుతున్నారని టిఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు మన్నె శ్రీకాంత్, నాగేశ్వర్, రమణ, ప్రధాన కార్యదర్శి బండి యాదగిరి రామచంద్రపురం మహిళా పట్టణ అధ్యక్షురాలు పూర్ణిమ, బసవమ్మ, గీత, ఉష, ఉమా, లక్ష్మి, పద్మ, బిజెపి నాయకులు భూపాల్ రెడ్డి, పెంటా రెడ్డి, కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, జగన్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, కనకరాజు, శంకర్, వెంకటరెడ్డి, నవీన్ రెడ్డి, యాదిరెడ్డి, నరసింహ, శేఖర్, నవీన్, రఘు, సత్యనారాయణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు పై దుష్ప్రచారాలు నమ్మకండి

- **దేశంలోనే చారిత్రాత్మక పథకం దళిత బంధు**
- **విడతలవారీగా ప్రతి దళితుడికి దళిత బంధు వర్తింప చేస్తాం**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు,విశాలభారతి:** దేశంలోనే మొట్టమొదటిసారిగా దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ దళిత బంధు అనే చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశపెట్టారని, విడతలవారీగా అర్హులైన ప్రతి దళితుడికి పథకాన్ని వర్తింప చేస్తామని గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. దళిత బంధు అమలు పైన ప్రతిపక్షాల అసత్య దుష్ప్రచారం ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలోని బిజెపి పార్టీ, రాష్ట్రంలోని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు దళితుల ఆర్థిక అభ్యున్నతికి అడ్డుగోడల నిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవితాల్లో నూతన శకానికి శ్రీకారం చుట్టిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కిందన్నారు. దళిత బంధు అమలుపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రతిపక్షాలు ఆందోళన నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. పైలెట్ ప్రాజెక్టు ద్వారా పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా మూడు గ్రామాల్లో 100 కుటుంబాలకు పథకాన్ని వర్తింప చేశామని, నేడు ఆ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. మొదటి విడతగా నియోజకవర్గ వ్యాప్తంగా 1100 మంది దళిత కుటుంబాలకు దళిత బంధు అమలు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హెచ్చరించారు.



# ఓటు హక్కు లేని వారు దరఖాస్తు చేసుకోండి

**బొల్లారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి**

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఓటు హక్కు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని బొల్లారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి సూచించారు. శనివారం నాడు ఆయన తన సిబ్బందితో కలిసి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ పరిసర ప్రాంతంలో పర్యటించారు. 18 సంవత్సరాల నుండి ఉండి మరియు ఇటీవల నూతనంగా బొల్లారం కు వచ్చినవారు దరఖాస్తు చేసుకోవాలని ఫారం 6, మరియు తప్పులను సరి చేసుకోవడానికి ఫారం 8 ను నింపి ఆన్ లైన్ లో కూడా దరఖాస్తు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ శ్రీధర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నూర్జహాన్ కుటుంబానికి ఎన్ఎంఆర్ ఆర్థిక చేయూత

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని కెబిఆర్ కాలనీలో నివాసముంటున్న నూర్జహాన్ కుటుంబం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిసు ఎన్ఎంఆర్ యువసేన మహిళా సభ్యులు 5,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.ఆర్ యువసేన మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**


**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** పేద ప్రజల అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం నాడు కులవృత్తుల సహాయార్థం చెక్కులను ఆయన జిల్లా కలెక్టర్ శరత్ తో కలిసి బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి మరియు కమిషనర్ సంగారెడ్డిల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కులను గ్రాంట్ రూపంలో అందించారు. జి ఎం ఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన సమావేశంలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు లబ్ధిదారులు హాజరయ్యారు.

# బీసీల ఆర్థిక స్వావలంబనకే బీసీ బందు

- **ప్రతి నెల 15న లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**
- **పూర్తి పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక**
- **ప్రతి పైసా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోండి**
- **జిల్లా కలెక్టర్ శరత్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **పటాన్ చెరు బీసీ బందు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**
- **108, అమ్మ ఒడి వాహనాల ప్రారంభం**

**పటాన్ చెరు, విశాలభారతి :** దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీల ఆర్థిక స్వావలంబన, కులవృత్తుల పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ బందు పథకం ప్రవేశపెట్టారని, ఎంపికైన ప్రతి లబ్ధిదారునికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామని జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలు అన్నారు. శనివారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని 300 మంది లబ్ధిదారులకు బీసీ బందు పథకం ద్వారా మంజూరైన మూడు కోట్ల రూపాయల విలువైన చెక్కులను జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు పదివేల రూపాయల రుణం కోసం బ్యాంకుల చుట్టూ పడిగాడ్పులు కాస్తూ, గ్యారంటీల కోసం ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండేవన్నారు.

నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో మొట్టమొదటి సారి కుల వృత్తుల అభివృద్ధి కోసం ఎలాంటి హామీ లేకుండా, తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి పైసా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అభిలాషించారు. పటాన్ చెరు నియోజకవర్గం వ్యాప్తంగా 2089 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, మొదటి విడతగా 300 మందికి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మిగతా వారికి ప్రతి నెల 15న విడతల వారీగా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. పటాన్ చెరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..దేశంలోనే మొట్టమొదటి సారిగా సబ్బండ వర్గాల సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెడుతున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని తెలిపారు. బీసీ బందు పథకం కుల వృత్తుల పరిరక్షణలో నూతన శకానికి శ్రీకారం చుట్టబోతోందని తెలిపారు. ప్రభుత్వం అందించిన ప్రతి పైసాను రెట్టింపు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, పూర్తి పారదర్శకతతో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా వివిధ మండలాలకు సంబంధించిన 85 లక్షల



రూపాయల బకాయిలు విడుదల కావడం జరిగిందని తెలిపారు.

**108, అమ్మ ఒడి వాహనాల ప్రారంభం..**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ వైద్య రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గానికి మంజూరైన మూడు 108 వాహనాలు, 2 అమ్మ ఒడి వాహనాలను జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి అయిన గర్భిణీ స్త్రీలను ఇంటి వరకు అమ్మ ఒడి వాహనాల ద్వారా పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసిలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు లలితా సోమిరెడ్డి, పాండురంగారెడ్డి, రోజా బాల్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్ యాదవ్, సింధు ఆదర్శ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.







# మొక్కలను నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి

**బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి**

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. శనివారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమీషనర్ సంగారెడ్డి తో కలిసి ఆమె మొక్కలను నాటారు. అనంతరం ఛైర్పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. హరితహారం లో భాగంగా ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతంలో మొక్కలను నాటాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ శ్రీధర్, మేనేజర్ మల్లికార్జున్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వివిధ విభాగాల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలకుర్తిలో బోనాల పండుగ



**పాలకుర్తి,విశాల భారతి:**పాలకుర్తి మండల కేంద్రంలో నేడు పోచమ్మ తల్లి అమ్మవారి బోనాల పండుగ ఘనంగా నిర్వహిస్తున్నారు. బోనాల పండుగ సందర్భంగా ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు పాల్గొని బోనం సమర్పించి మొక్కులు చెల్లించి అమ్మవారి ఆశీస్సులు తీసుకోనున్నారు.

# పోచమ్మ తల్లి బోనాల పండుగకు ఝాన్సీరెడ్డి



**పాలకుర్తి,విశాలభారతి:**పాలకుర్తి మండల కేంద్రంలో ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే పోచమ్మ తల్లి బోనాల పండుగకు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి హాజరై మొక్కులు చెల్లించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ తెలిపారు.





# కాంగ్రెస్ గెలుపుకి కృషి చేయాలి

- **కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు**
- **కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కూమార్ రెడ్డి**



**బాల్కొండ,విశాలభారతి:** మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తీగెల సంతోష్,తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు,ఫ్రెండ్స్ యూత్,రజక యూత్,షైనింగ్ స్టార్ యూత్,గౌడ్స్ యూత్ సభ్యులు సుమారు 70 మంది బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు.తెలంగాణ ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.అనంతరం తీగెల సంతోష్ మాట్లాడుతూ సునీల్ కుమార్ నాయకత్వంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా మారిందని, ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన నాయకత్వాన్ని బలపరచడానికి తిరిగి కాంగ్రెస్ లో చేరుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు,సుధీర్, సాయన్న,రొక్కం మురళి,బద్దం రాజశేఖర్,అశోక్,సురేష్,మరోడి సురేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'గద్దరన్నా... నినుమరువం'

**తుర్కయంజాల్, విశాలభారతి:**దివంగత ప్రజా గాయకుడు గద్దర్ సంస్మరణ సభను తుర్కయంజాల్‌లో నిర్వహించారు. ఉమ్మడి హయత్‌నగర్ మండలం జేఏసీ మాజీ కన్వీనర్ కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో రొక్కం సత్తిరెడ్డి గార్డెన్‌లో గద్దర్ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారుడు పాశం యాదగిరి హాజరయ్యారు. వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, జేఏసీ నాయకులతో కలిసి గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ ఉద్యమకారుడిగా, మహా విప్లవ కవిగా తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల కోసం త్యాగం చేశారని కొనియాడారు. ప్రజలను చైతన్యం చేసేందుకు రచయితగా, కవిగా ఎన్నో రచనలు, కవితలు, పాటలు రాసి తన గళంతో వినిపించి జనాలలో చైతన్య స్ఫూర్తిని రగిలించారన్నారు. గద్దర్ తన జీవితాన్ని ప్రజల కోసమే అంకితం చేశారని కొనియాడారు. తన జీవితాంతం ప్రజల పక్షాన పోరాడిన గద్దర్ అనారోగ్యంతో మృతి చెందడం బాధరకమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు కందాల బలదేవరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, టి.పీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ కార్తీక్, ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ డైరెక్టర్ మేతరి అశోక్, కొశికె ఐలయ్య, రమావత్ కళ్యాణ్ నాయక్, కరాడి శ్రీలత అనిల్ కుమార్, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, జేఏసీ నాయకులు జెనిగె విష్ణువర్ధన్, టీఎన్ దాసుగౌడ్, డి.కిషన్, ఎం.సత్యనారాయణ, అశ్విని, ఈదులకంటి అనురాధ, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, మేతరి శంకర్, గోరటి వెంకటయ్య, నల్లవెల్లి వెంకటేష్, కళాకారులు పాల్గొన్నారు.

## ముదిరెడ్డి సత్తెమ్మకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

**పాలేరు,విశాలభారతి:** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం గుర్వాయి గూడెం గ్రామానికి చెందిన ముద్దిరెడ్డి సత్తెమ్మ (65) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.వారి పార్థివ దేహానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పాలేరు నియోజకవర్గ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి సత్యనారాయణ రెడ్డి (క్రిష్టపురం సర్పంచ్), యరబోలు శ్రీను, బెల్లంకొండ కిరణ్, దాసరి వెంకన్న, కలీంమ్ సరబుడ్ల నారాయణరెడ్డి, హరి నాయక్, సంకపల్లి నారాయణరెడ్డి, బొజ్జ గోవిందరెడ్డి, సరబుడ్ల కృష్ణారెడ్డి, బొజ్జ భుజంగం రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట రెడ్డి, శశిధర్ రెడ్డి, విజయ్, నవీన్, శేఖర్, రవి, పెద్ద రాంబాబు,అశోక్, బాలకృష్ణ పాల్గొన్నారు.





# తెలంగాణ ద్రోహులపై పోరాటానికి సై

- **తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు**
- **గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని దీక్ష చేపట్టిన బీఎస్పీ చీఫ్ ప్రవీణ్ కుమార్**
- **హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**మేడిపల్లి,విశాలభారతి:** రాజ్యాధికారం రథసారథి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ (విఆర్ ఎస్) ని హౌస్ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీల ప్రధాన కూడళ్లలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా ఉప్పల్ అసెంబ్లీ లోని ఉప్పల్ చౌరస్తా దగ్గర జరిగిన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా వరంగల్ హైవే ద్రిగ్బందం లో బాగంగ మేడిపల్లి దగ్గర వరంగల్ హైవే పైన నిరసన తెలియజేస్తుంటే మేడిపల్లి పోలీస్లు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించ డం జరిగింది.సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో సబ్బండ వర్గాల పక్షాన విద్యార్థు లు,నిరుద్యోగుల పక్షాన అనునిత్యం అలు పెరుగ కుండా పోరాడుతున్న ఒకే ఒక్క నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని అన్నారు. అమరవీరుల సాక్షిగా గన్ పార్క్ దగ్గర నిరుద్యోగుల కోసం సత్యా గ్రహ దీక్ష తలపెట్టిన మా రాష్ట్ర అధ్యక్షులుని అర్ధ రాత్రి హౌస్ అరెస్టు చేయడా న్ని తీవ్రంగా ఖండిస్తు న్నాం.మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష, లక్షలమంది విద్యార్థులు నిరుద్యోగులు,నీళ్లు, నిధులు,నియామకాలు లక్ష్యంగా చేసినా బృహత్తర పోరాటంతో 1300 మంది అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో నిరుద్యోగులకు నియామ కాలు లేక, ఏదో ఒక నోటిఫికేషన్ వేసి ప్రశ్న పత్రాలు లీకేజీ చేసి పేపర్లు అమ్ముకొని పరీక్షలు నిర్వ హించి నిరుద్యోగుల ఆత్మ విశ్వాసం దెబ్బతీసిన ఈ రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల రోడ్డున పడ్డ సుమారు 30 లక్షల మంది నిరుద్యోగు ల పక్షాన ఆమరణ నిరహా రదీక్షతో ప్రభుత్వ మెడలు వంచి లీకైన ప్రశ్న పత్రాల పరీక్షలన్నీ రద్దు చేపించి మరో మారు విద్యార్థు లు,నిరుద్యోగుల న్యాయ మైన డిమాండ్ గ్రూప్ 2 పరీక్షను 3 నెలలు వాయిదా వేయాలని విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన రాజ్యాధికార రథసారథి బీఎస్పీ చీఫ్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ విఆర్ఎస్. ఏడిజి పి. వి ఆర్ ఎస్. శనివారం చేపట్టినున్న సత్యాగ్రహ దీక్షకు పిలుపు నిచ్చిన సందర్భంగా ప్రభుత్వానికి వెన్నులో వణుకుపుట్టి రాజ్యాంగానికి విరుద్ధంగా ఆర్ఎస్పీ ని హౌస్ అరెస్టు చేసి పోలీసులతో ఉద్యమాన్ని అణిచి వేయాల ని చూస్తే ఇంకా ఉవ్వెత్తున ఎగిసపడడం కాయం అని అన్నారు. తెలంగాణ ప్రజలను మాయ మాటలు చెప్పి తెలంగాణ విద్యార్థులను రెచ్చగొట్టి సాధించుకు న్న తెలంగాణలో ముఖ్య మంత్రి పీఠంపై కూర్చొ ని బోగాలు అనుభవిస్తున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ఈ విద్యార్థులు నిరుద్యోగులే గద్దె దించే సమయం ఆసన్న మయింది. నీకు నీ కుటుంబా నికి నీ పార్టీకి రాజకీయ సమాధి చేయడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉన్నది. కొంత మంది పోలీస్ మిత్రులు కేసీఆర్ కి తొత్తులు గా మారి విద్యార్థులపై నిరంకుశంగ లాఠిచార్జి చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నాం. కేసీఆర్ మెప్పు కొసం పనిచేస్తున్నా కొంత మంది పోలిస్ అధికారులకు మా రాజ్యం వచ్చినాక వారికి వడ్డీతో సహా నజరానాలు తిరిగి చెల్లిస్తామని బీఎస్పీ పార్టీ హెచ్చరించింది . ఇప్పటికైన విద్యార్థుల న్యాయమైన డిమాండ్ దృష్ట్యా గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయకపోతే మరో మలి దశ తెలంగాణ ద్రోహుల పై పోరాటానికి సై అని ఈ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని మండి పడ్డారు.



# ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**పాలకుర్తి,విశాలభారతి:**పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఈదుల కంటి రవీందర్ రెడ్డి, M D గౌస్ ఖాన్, బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి హైదరాబాదులోని తమ నివాసంలో కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లెంగల యాదగిరి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్ పరుపాటి బుచ్చిరెడ్డి, యువజన నాయకులు చిర్ర శ్రీధర్ పాల్గొన్నారు.



# భానూరి కృష్ణమాచారికి డాక్టరేట్

**హైదరాబాద్,విశాల భారతి:** రాష్ట్రంలో వీరబ్రహ్మేంద్ర స్వాముల దేవాలయాలకు సహాయ సహకారాలు అందిస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వాముల దేవాలయ కమిటీ చైర్మన్ భానూరి కృష్ణమాచారి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం ఆధ్వర్యంలో జూలూరి గౌరీ శంకర్ అధ్యక్షతన డాక్టరేట్ పొందిన భానూరి కృష్ణమాచారిని ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిసి కులాల సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి, మదన్మోహన్, మేడం శంకరాచారి, పులి శ్రీనివాస్ చారి, విఠలాచారి, చిరంజీవి చార్యులు, శివానందం తదితరులు హాజరై ఘనంగా సన్మానించి సత్కరించి అభినందించారు.



# చాకలి ఐలమ్మ మనవరాలు మృతి

**పాలకుర్తి,విశాలభారతి:**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ మనవరాలు అండమ్మ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. పాలకుర్తి మండల కేంద్రంకు చెందిన అండమ్మ.. చాకలి ఐలమ్మ ద్వితీయ కుమారుడు లచ్చయ్య కూతురు. (నానమ్మ ఐలమ్మకు తోడుగా పోరాటం చేసిన లచ్చయ్య) కూతురు అండమ్మ కూడా కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలుగా ఇప్పటికీ కొనసాగుతుంది. ఐలమ్మకు ఐదు సంవత్సరాలపాటు సపర్యాలు చేసింది.శనివారం సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అండమ్మ మృతి దేహంపై పూలమాలవేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల నాయకులు సోమసత్యం పాల్గొని మాట్లాడుతూ "అండమ్మ మరణం తీరని లోటని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఐలమ్మ చివరి దశలో సుమారు ఐదేళ్లపాటు సపర్యాలు చేసిన గొప్ప నాయకురాలని అండమ్మ సేవలను కొనియాడారు. ఐలమ్మ తో పాటు అండమ్మను కూడా నలగొండ జిల్లాలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం ఘనంగా సన్మానం చేశారని గుర్తు చేశారు. ఇప్పటికి కూడా అండమ్మ కుటుంబం సిపిఎంలో కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మనవాళ్లు, మనవరాన్లు చిట్యాల యాకయ్య, చిట్యాల యాకయ్య,(ఇంజనీర్) వలిమిడి మాజీ సర్పంచ్ రాపర్తి కొమరయ్య, తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాపర్తి మంజుల, మండల అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య, చిట్యాల సంధ్యారాణి, లొంక నర్సయ్య, మాదరాజు యాదగిరి, అంజమ్మ, పద్మ, పుష్పమ్మ, భారతమ్మ, లింగమ్మ, మంగేశ్వరి, శ్వేత,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.





# సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

**మణుగూరు,విశాలభారతి:** పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలం పి ఎచ్ సిలో పదహారేళ్లుగా పనిచేస్తున్నామని.. తమ ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలంటూ సెకండ్ ఏఎన్ఎంలు వంట వార్పు కార్యక్రమం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర మాట్లాడుతూ.. ఏజ్ లిమిట్ తో కొత్త నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయిందని వాపోయారు. ప్రజలకు క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 2007లో కాంట్రాక్ట్ పద్ధతిలో సెకండ్ ఏఎన్ఎంలను నియమించింది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4020 మంది సెకండ్ ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాల అమలులో వీరు కీలకంగా వ్యవహరిస్తున్నారు. శిశువులు, గర్భిణీలకు టీకాలు, కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ ఆయుష్మాన్ భారత్ కార్డుల జారీ, పి. ఎచ్ .సి లో విధులులతో పాటు 40 వరకు జాతీయ కార్యక్రమాలు, 32 వరకు ఆన్లైన్ విధుల్లో పాలుపంచుకుంటున్నారు అన్నారు. జీతం తక్కువే.. రెగ్యులర్ ఏఎన్ఎంలు నిర్వహించి అన్ని విధులు తాము నిర్వహిస్తున్నామని, జీతం 27,000 ఉంది అని సెకండ్ ఏఎన్ఎంలు వాపోతున్నారని అన్నారు. పదహారేళ్లు సర్వీస్ పూర్తి చేసుకుని వృద్ధాప్యానికి చేరుతున్నామని తమ ఉద్యోగాలకు భద్రత కరువైందని అదనంగా టిఏడిఏలు సైతం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం కొత్తగా 1520 పోస్టులతో ఏఎన్ఎం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఏళ్లుగా పనిచేస్తున్న మా ఉద్యోగులకు ఎసరు పెట్టినట్టు అయింది అని ఆందోళన చెందుతున్నారు. అయితే ఇందులో జనరల్ అభ్యర్థులు గరిష్ట 45 ఏళ్లు వయోపరిమితి విధించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదేళ్లు మినహాయింపు కల్పించింది. కానీ సెకండ్ ఏఎన్ఎం చాలావరకు 40, 45, 50 ఏళ్ల వయసు పైబడిన వారే ఉన్నారు అని వారు తెలిపారు. 16 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో వైద్య సేవలు అందిస్తూ వృద్ధాప్య దశకు చేరుకుంటున్నాం అని ఆవేదన చెందుతున్నారు. కరోనా కష్టకాలములో ప్రాణాలు ప్రాణంగా పెట్టి వైద్య సేవలు అందించిన ఘనత సెకండ్ ఏఎన్ఎంలది. ఇకనైనా వీళ్ళని వెంటనే రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో వీళ్ళకు బహుజన సమాజ్ పార్టీ మద్దతుగా ఉండి, మండలాల నుండి జిల్లా నుండి రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు ఉధృతం చేస్తామని కెసిఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. రాబోయేది మా ప్రభుత్వమేనని.. సెకండ్ ఏఎన్ఎం రెగ్యులర్ చేస్తామని, వాళ్లకు అండగా మేము ఎప్పుడూ ఉంటామని, మీ మాయ మాటలు నమ్మే రోజులు పోయాయని, ఇక మీ ప్రభుత్వం కూకటి వేళ్ళతో పే కిలించే రోజులు దగ్గరపడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక, కరకగూడెం అశ్వాపురం మణుగూరు మండలాల సెకండ్ ఏఎన్ఎంలు. బి రాధ, ప్రమీల, ఈశ్వరమ్మ, టి సుజాత, ఇందిరా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# మండల సదస్సును జయప్రదం చేయండి

**మహబూబాబాద్, విశాలభాతి:**2016లో సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన ఇల్లెందు నియోజకవర్గ పరిధిలోని రోళ్ళపాడు చెరువులో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా జరిగిందని, ఎనిమిది సంవత్సరాలు పూర్తయినా ఇంత వరకు రోళ్ళపాడు, బయ్యారం చెరువుల కాలువల పనులు నిర్వహించలేదని, ఇల్లందు నియోజకవర్గానికి నీళ్ళివ్వకుండా సుదూర ప్రాంతాలకు గోదావరి జలాలను తరలించే కుట్ర జరుగుతోందని బయ్యారం గడ్డం వెంకట్రామయ్య శనివారం విజ్ఞాన కేంద్రంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో వక్తలు విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రతిఘటన, తెలుగుదేశం తదితర పార్టీల నాయకులు గౌని ఐలయ్య, కంబాల ముసలయ్య, మంద రాజన్న, నందగిరి వెంకటేశ్వర్లు,యస్కే సైదులు, కురియాల చంద్రయ్యలు ప్రసంగిస్తూ.. సీతారామ ప్రాజెక్టు డిజైన్ నుంచి ఇల్లెందు నియోజకవర్గాన్ని పక్కకు పెట్టారని, ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన దానికంటే దారుణమైన జలదోపిడి అని వారన్నారు. పాత డిజైన్లో పేర్కొన్న విధంగా బయ్యారం మండలానికి సీతారామ ప్రాజెక్టు జలాలను ఇవ్వాలని, తక్షణమే రోళ్ళపాడు రిజర్వాయర్ పనులకు, బయ్యారం చెరువు పనులకు టెండర్లు నిర్వహించి పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గ స్థాయి సీతారామ ప్రాజెక్టు జలాల సాధన కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 16వ తేదీన బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 11 గంటలకు జరిగే అఖిల పక్ష సదస్సు జరుగుతుందని, ఈకార్యక్రమానికి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు, రామగిరి బిక్షం,రామచంద్రపు మురళి, కాంగ్రెస్ నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం నాయకులు నంబూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ప్రణాళికలు

- **69 ఎకరాల్లో సకల హంగులతో పారిశ్రామిక పార్కులు, స్థానికంగా పెరగనున్న ఉపాధి అవకాశాలు**
- **ఉపాధికి కేరాఫ్ అడ్రస్ కానున్న ఇమాంపేట పారిశ్రామిక వాడా**
- **ఆటోనగర్ నిర్మితం కానున్న కార్మిక భవనం ఈఎస్ఐ ఆసుపత్రి**
- **ఆటోనగర్ లో టి.ఎస్.ఐ.ఐ.సి కార్పొరేషన్ ఎండి నర్సింహ రెడ్డి, కలెక్టర్ వెంకట్రావ్ లతో మంత్రి జగదీష్ రెడ్డి సమీక్ష**



**సూర్యాపేట,విశాలభారతి:** అభివృద్ధి లో పరుగులు పెడుతున్న సూర్యాపేట ఒడిలో ఇమాంపేట ఆటోనగర్ మరో మణిహారం కానుంది. జిల్లాకేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్న ఇమాంపేటలో ఆటోనగర్ నిర్మాణానికి సూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు శంకు స్థాపన చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇదే ప్రాంతంలో 69 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు ఈరోజు ఉదయం ఇమాంపేట లోని ఆటోనగర్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్స్ కార్పొరేషన్ ఎండి నర్సింహారెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఆర్డీవో ఇతర అధికారులతో కలిసి ఆటోనగర్ ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి అక్కడే సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి చొరవ తో
త్వరలో వందలాది పరిశ్రమలు ఇక్కడ కొలువుదీరనున్నాయి. తాజాగా ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌తో యువతకు, కార్మికులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి.దీని నిర్మాణాలకు రూ. 16 కోట్ల మంజూరు కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నభూతో నభవిష్యత్ అన్న రీతిలో ఇమాంపేట ఇండస్ట్రియల్ పార్క్ లో సకల హంగులతో నిర్మాణాలు రూపుదిద్దుకోనున్నాయి. పారిశ్రామిక పార్క్ ముందు ఆకట్టుకునే కమాన్, ముందు రహదారి నుండి చివరి వరకు విశాలమైన రహదారులు, కార్మికుల శ్రేయస్సు కోసం కార్మిక సంక్షేమ భవనం, వారి ఆరోగ్యంకోసం సకల సదుపాయాలతో ఈ.ఎస్.ఐ ఆసుపత్రి వంటి నిర్మాణాలు రూపు దిద్దుకొనున్నాయి. నిర్మాణాల నాణ్యత లో రాజీ పడే ప్రసక్తేలేదని మంత్రి జగదీష్ రెడ్డి అధికారులకు సూచించారు. అతి త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అత్యాధునిక పారిశ్రామిక పార్క్ లో ఇంకా చేపట్టవలసిన నిర్మాణాలు, సౌకర్యాల పై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## అధికారుల అలసత్వానికి నిదర్శనం అగ్ని ప్రమాదం

- **చందానగర్ మారుతీ మాల్ లో అగ్ని ప్రమాదం**
- **జనసేన ఇంచార్జ్ మాధవరెడ్డి**



**శేరిలింగంపల్లి విశాలభారతి :** శనివారం తెల్లవారు జామున చందానగర్ సమీపంలోని తపాడియా మారుతీ మాల్ లో ఫైర్ ఆక్సిడెంట్ జరగడం విచారకరమన్నారు జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంఛార్జ్ డాక్టర్ మాధవరెడ్డి ఈ మేరకు ఘటన స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ చందానగర్ లోని "తపాడియా మారుతీ మాల్ లో అగ్నిప్రమాదం జరగటం నిజంగా బాధాకరమని ,ఆవేదన వ్యక్తం చేసారు.అదృష్టవశాత్తు సమయానికి మాల్ లో ప్రజలు లేక పోవటం వల్ల ప్రాణ నష్టం జరగలేదన్నారు.అగ్ని మాపక సిబ్బంది తక్షణమే సంఘటన స్థలానికి చేరి మంటలను ఆర్పి అదుపులోకి తీసుకొచ్చారని వారి సమయ స్ఫూర్తిగా అభినందనలు అన్నారు. అయితే ఈ సంఘటనను పూర్తిగా విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, షార్ట్ సర్క్యూట్ కారణమా లేక నాసి రకం విద్యుత్ పరికరాలు వాడటం కారణమా అని అధికారులు విచారణ జరపాలని,ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందన్నారు.ఒక వేళ షార్ట్ సర్క్యూట్ కాకుండా మాల్ యాజమాన్యం యొక్క నాణ్యత లేని నాసిరకం పరికరాల వల్ల కానీ, అనుమతులు మంజూరు చేసిన అధికారుల చేసి వాటం కారణంగా జరిగినట్లయితే ఆయా మాల్ యాజమాన్యంపై, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు సైతం అనుమతులు మంజూరు చేసే విషయంలో ఫైర్ సేఫ్టీ, అన్ని రకాల పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేసి తగు జాగ్రత్త తీసుకోవాలని కోరారు.




## దివ్యాంగుల పెన్షన్ పదివేలకు పెంచాలి

**డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్.**

**ముషీరాబాద్,విశాల భారతి:** దివ్యాంగులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దివ్యాంగుల పెన్షన్ పదివేలకు పెంచాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డేఫ్ అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి కోసం దివ్యాంగుల బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ మేరకు శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డెఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వల్లభనేని ప్రసాద్ డిమాండ్స్ తో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. నిరుద్యోగ దివ్యాంగులకు నిరుద్యోగ భృతి కింద నాలుగు వేలు ఇవ్వాలని, స్వయం ఉపాధి కోసం ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు.నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. అన్ని శాఖల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉద్యోగాలు భర్తీ చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించి దివ్యాంగులు, బధిరుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## భీమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక సహాయం



**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణానికి చెందిన విద్యార్థిని మొండి నితిషా ది నిరుపేద కుటుంబం.ఆమె హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుంది. భీమ్‌గల్ కి చెందిన భీమ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పర్స లింబాద్రి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని హైదరాబాద్ లో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, రిటైర్డ్ జిల్లా జడ్జి నిమ్మ నారాయణ చేతుల మీదుగా విద్యార్థిని కి అందజేశారు.చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయింది.తల్లి బీడీలు చుడుతూ చదివిస్తుంది. అక్కడే ఉన్న జడ్జి నిమ్మ నారాయణ స్నేహితుడు అడ్వకేట్ ఎన్.పి రాజు ప్రేరణ పొంది తనవంతు సహాయంగా రూ.25వేలు ఆర్థిక సహాయం చేశారని పర్స లింబాద్రి తెలిపారు. నితిషా చదువుకున్నన్ని రోజులు ప్రతి సంవత్సరం రూ.12 వేల 500 ఆర్థిక సహాయం విద్యార్థినికి అందిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ గొప్ప డాక్టర్ గా పేరుపొంది,పేదవారికి అండగా ఉండాలని నితిషాకి తెలిపారు.ఆమె భవిష్యత్తులో ఉన్నత చదువుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.తన చదువుకు ఆర్థిక సహాయం అందించిన పర్స లింబాద్రి,ఎన్.పి రాజు కు నితీషా కృతజ్ఞతలు తెలిపి,ఆశయాలను నెరవేరుస్తానని పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్.ఈ నిమ్మ సంజీవ్, రిటైర్డు ఎస్పీ జాన్ వెస్లీ,నిజామాబాద్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ అశోక్ కుమార్,రిటైర్డ్ లెక్చరర్ మెట్ట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేద్దాం

- **చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు**
- **డాక్టర్ చిక్కా దేవదాసు.**




**ముషీరాబాద్,విశాల భారతి :** రాజ్యాధికార సాధన కోసం నేడు కోరుట్ల లో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని (పద్మశాలి ఆత్మగౌరవ సభను) విజయవంతం చేయాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్కా దేవదాసు పిలుపునిచ్చారు. ఆదివారం తలపెట్టిన ఛలో కోరుట్ల కార్యక్రమాన్ని రాష్ట్ర నలుమూలల నుండి పద్మశాలి కుటుంబ సభ్యులు లక్షలాదిగా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ మేరకు శనివారం బాగ్ లింగంపల్లి లోని తన కార్యాలయంలో చలో కోరుట్ల పోస్టర్ను చిక్క దేవదాస్ ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలకు ప్రత్యేక అస్తిత్వం ఉందని అనాదిగా వస్తున్న వస్త్ర ఉత్పత్తి రంగములు పద్మశాలీల సృజనాత్మకతకు జాతీయ అంతర్జాతీయ గుర్తింపు లభించిందని వివరించారు. కానీ రాజకీయరంగంలో శూన్యతగా ఉందని తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే దామాషా ప్రకారం పద్మశాలీలు అసెంబ్లీలో కనీసం 10 సీట్లు పైగా కౌన్సిల్లో ఐదు సీట్లు పైగా పార్లమెంటులో ముగ్గురు ఉండాలన్నారు. అందుకు అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు సీట్లు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎక్కువ త్యాగాలు చేసి అత్యధికంగా నష్టపోయిన కులం పద్మశాలి కులం మాత్రమేనని తెలిపారు.



## మహిళలు మరోసారి జగదీష్ రెడ్డిని ఆదరించాలి

- **జగదీష్ రెడ్డి మార్కు అభివృద్ధితో లక్షల మందికి ఉపాధి**
- **నాడు సమస్యలు చెప్పారు నేడు అభివృద్ధి గురించి చెబుతున్నారు**
- **మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట,విశాలభారతి:** ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేస్తున్న మార్కు అభివృద్ధితో లక్షలాది మందికి ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని 22, 36వ వార్డుల్లో మహిళలకు కోలాటం చీరలు పంపిణీ చేసి మాట్లాడారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మెడికల్ కళాశాల, రెండు మినీ ట్యాంక్ బండ్లు, మహాప్రస్థానంతో అభివృద్ధి సందడి నెలకొందన్నారు. నాడు ప్రజల వద్దకు వస్తే సమస్యలు చెప్పారని నేడు అభివృద్ధి గురించి చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. సూర్యాపేటను జిల్లా కేంద్రంగా మార్చి పాలనను ప్రజలకు మరింత దగ్గర చేసిన ఘనత మంత్రి జగదీష్ రెడ్డి కే చెందింది అన్నారు. ఆడవాళ్లు ఆలోచించి అభివృద్ధి చేసిన వారిని ఆదరించాలని అప్పుడే అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. మహిళలు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. జి జే ఆర్ క్రీడలతో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆటలతో మానసిక స్థైర్యం పొందడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాష్, నాయకులు రాచకొండ కృష్ణ, గుడిసే శేఖర్, ఆయా వార్డుల మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సంస్కృతి కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీ థియేటర్ లో అమెరికా నుండి వచ్చిన ప్రవాస భారతీయ కళాకారులు కౌశిక నవలే,ఆశిక నవలే,కూచిపూడి నృత్యం ప్రదర్శనలో రుక్మిణి ప్రవేశ దరువు,వసంత జతీశ్వరం, ఒకపరి కోకపరి అంశాలను ప్రదర్శించిన నేర్పించారు. ప్రముఖ కూచిపూడి నాట్య గురువు ప్రతిభా రాజ్ గౌడ్ శిక్ష బృందం ఆనంద నర్తన గణపతి మహేశ్వరి మహాకాళి జాతీశ్వరం భో శంభో, దశావతారం,రామాయణ శబ్దమ్,అంశాలను సంజన నేహా కీర్తన పూజ వర్షిని ఉదయ్ కుమార్ ల ప్రదర్శనలు అభ్యంతం అలరించాయి.



## అభివృద్ధి కి చిరునామా కాంగ్రెస్ పార్టీ

- **పేట లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్**
- **14వ వార్డు కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరిక**
- **14వ వార్డు ను దత్తత తీసుకొని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తాను**
- **టీపీసీసీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేట,విశాలభారతి:** పటేల్ రమేష్ రెడ్డి నిర్వహిస్తున్న గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ,యూత్ డిక్లరేషన్ కార్యక్రమం శనివారం రోజున 14 వ వార్డులో సీనియర్ నాయకులు రంగారెడ్డి, నరేందర్ గారి ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ 14 వార్డు లోనే నివాసం ఉంటున్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇంటి పరిసరాలు అభివృద్ధి చెందినంత మాత్రాన,పట్టణం మొత్తం అభివృద్ధి చెందినట్లా అని ప్రశ్నించారు.ఈ వార్డు కొంత భాగం అభివృద్ధి చెందిన ప్రాంతం, మిగతా ప్రాంతం పూర్తిగా ఇరుకు గదుల్లో నివాసం ఉంటున్న వారితో వెనుకబడి ఉన్నది. నేను మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఈ వార్డు ను దత్తత తీసుకొని బ్రహ్మాండమైన అభివృద్ధి చేస్తాను. 7,000 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేశానని, ఇంకా చేయడానికి ఏమీ మిగలలేదని మంత్రి జగదీశ్వర్ రెడ్డి గొప్పలు చెబుతున్నారు. 7,000 కోట్ల రూపాయలతో నీ కుటుంబం మరియు నీ తాబేదారులు అభివృద్ధి చెందారు తప్ప నియోజకవర్గానికి ఏమీ ఒరగలేదు.
తొమ్మిదిన్నర ఏండ్ల మీ పాలన లో రేషన్ కార్డులు, అర్హులకు పెన్షన్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాల కల్పన లేదు, నిరుద్యోగ భృతి లేదు. ఇప్పుడు ఎన్నికల ముందు ఓట్ల కోసం ముఖ్యమంత్రి సిగ్గు లేకుండా దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నాడు. ముఖ్యమంత్రి మాయమాటలను నమ్మలేని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నారు.రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యం అని రమేష్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, అర్హులందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు, పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, చదువుకుంటున్న 18 సంవత్సరాల బాలికలకు ఉచిత స్కూటీ మరియు రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ లోని అంశాలను పూర్తిగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు.14వ వార్డుకు చెందిన దాసరి విజయలక్ష్మి 100 మంది కార్యకర్తలతో నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రమేష్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు.




## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**గరిడేపల్లి,విశాలభారతి:** సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాలు ఆగస్టు 2 నుంచి 18 వరకు జరిగే ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మండవ సైదులు అధ్యక్షతన జరిగిన అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర సర్దార్ సర్వాయి పాపన్న 373 జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ హాల్ లో సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని. అమరుల యాదిలో అనే పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు గత 20 సంవత్సరాల నుండి కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని. 2016 లో ఖిలాషాపురం నుండి గోల్కొండ కోటకు రాష్ట్ర బస్సు యాత్ర,2017 లో రాష్ట్రవ్యాప్తంగా పాపన్న యాదిలో పదియాత్రలు,2018 లో పాపన్న సందేశ యాత్ర,అమరుల యాదిలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 2 నుండి 18 వరకు 17 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా యాత్రలు నిర్వహిస్తున్నామని.కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బొమ్మగాని దర్శ భిక్షం,యస్ ఆర్ దాట్ల,తొట్ల మల్సూర్,దేశిని చిన్న మల్లయ్య,పెరుమాండ్ల జగన్నాదం, బొల్లగాని పుల్లయ్య,వర్దేళ్ళి బుచ్చి రాములు,బైరు మల్లయ్య తదితర సంఘ నాయకులను స్మరించుకుంటు ఈ యాత్రలు జరుగుతాయి అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనం,సేఫ్టీ మోకులు ఇచ్చి,బీసీ కుల వృత్తిదారులకు ఇస్తామన్న లక్ష రూపాయలు కల్లుగీత కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల కృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య,బోడ పరశురాములు,బోడ సైదులు,గీత కార్మికలు మండల నాగయ్య, అనంతల నారాయణ,అనంతల రాములు,చామకూరి వెంకటయ్య, నేలపట్ల లింగయ్య,చామకూరి వెంకన్న,అనంతుల పద్మ,అనంతుల వెంకమ్మ,మంగ,వెంకన్న,చామకూరి అంజి,బత్తిని సైదులు,బత్తిని వెంకటప్పయ్య,పలా సైదమ్మ,నేలపట్ల నారాయణ,నేలపట్ల శ్రీనివాస్, మంగ శివ,అనంతుల వెంకటేశ్వర్లు, అనంతుల చిన్నవెంకన్న,రాచకొండ రామనరసయ్య,నక్క సుందరయ్య, బూర అంజయ్య పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా గృహలక్ష్మికి 2194 దరఖాస్తులు

**నడిగూడెం,విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి మండల వ్యాప్తంగా 2194 దరఖాస్తులు వచ్చాయని తాసిల్దార్ నాగేశ్వరరావు తెలిపారు.ప్రజల సొంత జాగాలో ఇల్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకంతో ఇల్లు నిర్మించుకునేందుకు దరఖాస్తు చేసుకునే గడువు నాలుగు రోజులు ఇవ్వగా నాలుగు రోజులలో మండలం లోని అన్ని గ్రామాల నుండి 2194 దరఖాస్తులు వచ్చాయని దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## ఉరివేసుకుని వ్యక్తి మృతి



**బాల్కొండ,విశాలభారతి:** మద్యానికి బానిసై వ్యక్తి మృతి చెందినట్లు భీమ్‌గల్ ఎస్సై హరిబాబు తెలిపారు.ఎస్సై హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం భీమ్‌గల్ పట్టణానికి చెందిన మృతుడు సుర బీమన్న (54), కూలి పని చేస్తు సంపాదించిన డబ్బులతో మద్యం తాగేవాడు.మద్యానికి బానిసై డబ్బులు లేకపోవడంతో గోడవ చేసేవాడు.శనివారం సాయంత్రం 4:30 గంటకు భీమ్‌గల్ నుండి కుప్కాల్ వెళ్లె రోడ్డులో వైకుంఠ దామం దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్ కు నైలాన్ త్రాడుతో ఉరివేసుకుని మృతిచెందాడు. మృతుని భార్య సుర ఎంకవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత




**బాల్కొండ,విశాలభారతి:** అక్రమంగా తరలిస్తున్న పదిహేను క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు మోర్తాడ్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివారాల ప్రకారం శనివారం అందజు ఉదయం 7 గంటల సమయంలో ఎం.హెచ్ 26 బిఈ 4502 గల బోలోరో వాహనంలో రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బంది శ్రీనివాస్,నరేశ్ లతో కలిసి మోర్తాడ్ మండల కేంద్రం నేషనల్ హైవే 63పై తహసిల్దర్ కార్యాలయం దగ్గర పట్టుకొని డ్రైవరును విచారించినట్లు తెలిపారు. డ్రైవర్ సరైన పత్రాలు చూయించకపోవంతో కేసు నమోదు చేసి వాహనాన్ని స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.



# విద్యార్థి ఉద్యమాల నిలయం ఏఐఎస్ఎఫ్

- **దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్**
- **ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**

**హైదరాబాద్,విశాలభారతి:** భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా, దేశ స్వాతంత్రం మా జన్మహక్కు అని నినదించి దేశ స్వాతంత్రం కోసం ఏర్పడి, దేశంలో విద్యార్థులు సమస్యల కోసం పోరాడుతున్న ఏకైక, మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని , ఏఐఎస్ఎఫ్ కి ఉన్న చరిత్ర ఎవరికి లేదని , శాస్త్రీయ విద్యావిధానినికై,కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్య విధానం రద్దుకై, విద్య కాషాయీకరణ, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా,బిఆర్ఎస్ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ శ్రేణులు మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పిలుపునిచ్చారు.శనివారం ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ జెండాను రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఎగురవేశారు.ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ 1936 ఆగస్ట్ 12న ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్ నాటి నుండి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూన్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని, దేశ స్వాతంత్రం కోసం ఏర్పడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సంఘం ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని,ఏఐఎస్ఎఫ్ లో పని చేసి ప్రధాన మంత్రులు,ఉప రాష్టపతి , ఎంపీ,ఎమ్మెల్యేలు అనేక మంది అయ్యారని, కేంద్ర బడ్జెట్ లో 10%,రాష్ట్ర బడ్జెట్ లో 30%నిధులు విద్యారంగానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ప్రభుత్వం విద్యా కాషాయికారణ,ప్రైవేటీకరణ వ్యతిరేకంగా చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని ఈ విద్యా విధానం పూర్తిగా లోపాల పుట్టఅని, విదేశీ యూనివర్సిటీలను దేశంలోకి స్వాగతిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తుందనీ, విద్యార్థుల పోరాటాల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా విద్యా రంగానికి చేసింది ఏమీ లేదనీ,రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను మరియు మీడియాను చూసి రాష్ట్ర ప్రభుత్వం జంక్కుతుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా అనుమతించవద్దని విద్యా శాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇప్పించడం జరిగిందని, విద్యార్థుల సమస్యలతో సతమవుతున్న ప్రభుత్వం పూర్తిగా విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాదని రానున్న రోజుల్లో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని పుట్ట లక్ష్మణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అన్వర్ , జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, నాయకులు గణేష్, సాయి , వెంకట్ , పవన్ తదితరులు పాల్గొన్నారు.







# చందానగర్ తపాడియా మారుతి మాల్ లో మంటలు

- **జేపీ సినిమాస్ మూడు స్క్రీన్ లలో దట్టమైన పొగలు**
- **ఇటీవలే ప్రారంభమైన తపాడియా మారుతి మాల్**
- **తెల్లారుజామున అగ్ని ప్రమాదం**
- **5వ అంతస్తు వరకు వ్యాపించిన దట్టమైన పొగలలు**
- **సకాలంలో వచ్చి మంటలను అదుపులోకి తెచ్చిన డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది**
- **భారీ ఆస్తి నష్టం.. ఇంకా వివరాలు తెలియాల్సి ఉందని అధికారుల వెల్లడి**
- **పరిస్థితిని సమీక్షిస్తున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి కార్తీక్.**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చందానగర లో శనివారం తెల్లారుజామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారికి అనుకొని ఉన్న తపాడియాస "మారుతిమాల లో ఉదయం 6 గంటలకు మంటలు చెలరేగాయి.దీంతో దట్టమైన పొగలు అలుముకొని 5 వ అంతస్తులో ఉన్న మల్టీ ఫ్లెక్స్ సినిమా హాల్ లోకి మంటలు వ్యాపించాయి.ఇందులో ఉన్న ఐదు స్క్రీన్ లలో 3 స్క్రీన్స్ పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయు. వెంటనే అక్కడకు చేరుకున్న డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజన్లతో వేరే అంతస్తులోకి మంటలు వ్యాపించకుండా అదుపులోకి తీసుకువచ్చారు. తెల్లవారు జామున కావడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే మాల్ లో మంటలు ఎలా చెలరేగాయి.ఏదైనా ప్రమాదం జరిగిందా ,లేదా షార్ట్ సర్క్యూట్ కారణమా అనేది ఇంకా తెలియరాలేదు.ఈ తపాడియా మాల్ ఇటీవలే ప్రారంభమైంది.ఇందులో ఇంకా పూర్తి స్థాయిలో షాప్స్ తెరుచుకోలేదు.భారీ ఆస్తినష్టం సంభవించినట్టు సమాచారం. పూర్తి ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉన్నది. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి కార్తీక్ పరిస్థితి ని పర్యవేక్షిస్తున్నారు.






# బిజెపిలో చేరిన కుప్కాల్ యువకులు

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండనియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలం కుప్కాల్ గ్రామానికి చెందిన పలువురు యువకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి సమీక్షంలో బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ హిందూసేన యూత్,ఫ్రెండ్స్ ఫర్ ఎవర్ యూత్ కి సంబంధించిన 30 మంది యువకులు దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్శితులై పార్టీలో చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ములిగే మహిపాల్,బాజం మహేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మవతి రెడ్డి

**నడిగూడెం,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు, సానుభూతిపరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని కోదాడ మాజీ శాసన సభ్యురాలు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన సోమ భారతమ్మ, కాసాని కాశయ్య గౌడ్, దార్ల పెంటయ్య, కందాల బుచ్చిరెడ్డి ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల గాయపడిన జొన్నలగడ్డ చందు ను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట గ్రామ సర్పంచ్ పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మెలుగూరి ఉపేందర్, మాజీ సర్పంచులు రామిని విజయవర్ధన్ రెడ్డి, పసుపులేటి వినయ్ వర్ధన్ బాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సోమగాని రవి, గ్రామస్తులు వివిఎల్‌ఎన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**బివిఎఫ్ మండల కన్వీనర్ అంబేద్కర్**

**శాలిగౌరారం,విశాలభారతి:** గ్రూపు 2 పరీక్ష వాయిదా వెయ్యాలని అమరవీరుల స్తూపం గన్ పార్క్ దగ్గర బిఎస్పి అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ శాంతియుతంగా సత్యాగ్రహ దీక్షకు పిలుపునిచ్చారని బివిఎఫ్ మండల కన్వీనర్ అంబేద్కర్ తెలిపారు . ఈ సందర్భంగా శాంతియుతంగా సత్యాగ్రహ దీక్షకు వెళ్లకుండా మండల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు గ్రూప్ 2 పరీక్షను వెంటనే వాయిదా వేయాలన్నారు. మందుల అజయ్ కుమార్. సిరుపంగి సాయి కుమార్ ,ఒగోటి లవ కుమార్, కోక నాగశివరంలు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.



# బోధకాలు మాత్రలు అందరూ వేసుకోవాలి

**బోధ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్**

**నడిగూడెం,విశాలభారతి:** గ్రామంలో బోధకాలు వ్యాధి నిర్మూలన మాత్రలు అందరూ వేసుకోవాలని గ్రామ సర్పంచి గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బోదకాలు వ్యాధి నిర్మూలన మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చి ప్రజలకు వైద్యం అందుబాటులోకి తెచ్చింది అన్నారు ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. సంవత్సరానికి ఒకసారి ఆల్బెండజోల్, డీఈసీ మాత్రలు వేసుకోవడం ద్వారా వ్యాధి రాకుండా కాపాడవచ్చు అని అన్నారు. శరీరంలో వ్యాధి లక్షణాలు రావడానికి 10 నుంచి 20 సంవత్సరాలు పట్టే అవకాశం ఉందని ఒక్కసారి వ్యాధి వస్తే అది మన శరీరం నుంచి వెళ్లడం అసాధ్యమని అన్నారు. శరీరంలో మైక్రో ఫైలేరియా లార్వా నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరు ఈ మాత్రలు మింగాలని పిలుపునిచ్చారు. రెండు నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్ర ఒకటి, డీఈసీ మాత్ర ఒకటి, 6 నుంచి 14 సంవత్సరాల లోపు వారికి ఆల్బెండజోల్ ఒకటి, డిఈసి రెండు, 15 నుంచి ఆపైన వారికి ఆల్బెండజోల్ 1 , డిఇసి మూడు మాత్రలు వేయాలి. భోజనం తర్వాత మాత్రమే ఈ మాత్రలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండు శీను, ఉప సర్పంచ్ నసీమా , స్థానిక వైద్యాధికారి డాక్టర్ హరినాథ్ , కళావతి విజయకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఆరోగ్య కార్యకర్తలు రాధా, మహేశ్వరి ఆశా కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మి, సునీత, లక్ష్మి పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల శ్రమ గొప్పది

**తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ఎస్ కే చాంద్**

**రామన్నపేట,విశాలభారతి:** ఈనెల 20వ తేదీన తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో ఇంద్ర పార్క్ హైదరాబాదులో జరగబోయే బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది

అనంతరం తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ఎస్ కే చాంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తెలంగాణ ఉద్యమకారుల శ్రమ గొప్పదని వారికి పెన్షన్లు సంక్షేమ బోర్డు మరియు 300 గజాల ఇంటి స్థలమును వడ్డీ లేని రుణాలను ట్రైన్ పాస్, బస్ పాస్ లు హెల్త్ కార్డులను ఇవ్వాలని ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 10 శాతం వారికి కేటాయించాలని ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్ కోరారు మన కార్యక్రమం కాబట్టి మనమందరం ఐక్యంగా ఉండి ఈనెల 20న జరుగు బహిరంగ సభను ఉద్యమకారులంతా తరలిరావాలని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గుండ్లపల్లి బాలయ్య, భీమ్వాక ఉమ, ఆళ్ల బాలకృష్ణ,బెడిద లింగస్వామి, బొడ్డుపెల్లి లింగయ్య, ఎండి యాకూబ్ ,మాంద్ర రామచంద్రం ,డి నరసింహ, రోహిత్ పాల్గొన్నారు




# గ్రూప్ 2 పరీక్షలు మూడు నెలలు వాయిదా వేయాలి

- **గ్రూప్ 2 అభ్యర్థుల పైన లాఠీ ఛార్జ్, అరెస్టులు చేయడం సరైనది కాదు**
- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ**

**సూర్యాపేట,విశాలభారతి:** ఈనెల 29, 30వ తేదీలలో టీ యస్ పి యస్ సి నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని, గ్రూప్ 2 అభ్యర్థుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో రాస్తారోకో నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈనెల 23వ తేదీ వరకు గురుకుల బోర్డు పరీక్షలు మరియు జూనియర్ లెక్చరర్ల పరీక్షలు ఉన్నందున గ్రూప్ టు పరీక్ష ప్రిపరేషన్ కు విద్యార్థులకు సమయం సరిపోవడం లేదన్నారు. పరీక్ష సిలబస్ మారడంతో విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. గ్రూప్2 అభ్యర్థుల కోరిక మేరకు మూడు నెలలు పరీక్షలు వాయిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులపై మరియు విద్యార్థి సంఘ నాయకుల పై అక్రమ కేసులు బనాయించడం లాఠి చార్జ్ , అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ అరవింద్ మధు సతీష్ యాకన్న, అభిలాష్, నరసింహ,శ్రీను, వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం.

**మురళీమోహన్ రాజు..**

**హైదరాబాద్,విశాల భారతి:** అన్నం పరబ్రహ్మ స్వరూపమని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు లోని గాంధీబొమ్మ పార్కు దగ్గర పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు హాజరై అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉపయోగకరం లేని మాటలు చెప్పడం కన్నా నలుగురికి అన్నడం పెట్టడంలో ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. ఉన్నదానిలో తృప్తి పడి సంతోషంగా ఉండడం నేర్చుకోవాలని సూచించారు. కృష్ణ కల్చరల్ ట్రస్టు చైర్మన్ బి.కృష్ణ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్న దానం మిన్న అని పేదవారికి అన్నం పెట్టడం ఆనందంగా ఉన్నదని వివరించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సుధాకర్ రెడ్డి, అళహరి వెంకటేష్, షేక్ కాలేషా, పెంచలయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఉద్యమకారులు యువ న్యాయవాది వేణు రాజు జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి,విశాలభారతి:** తెలంగాణ ఉద్యమకారులు యువ న్యాయవాది వేణు రాజు జన్మదిన వేడుకలను శనివారం తెలంగాణ ఉద్యమకారుల సమక్షంలో తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వేణు రాజు న్యాయవాదిగా నిరంతరం ప్రజలకు సేవ చేయాలని ఉద్యమకారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు న్యాయవాది వేముల అందీప్ కుమార్, గుండాల సందీప్,నల్లేడ మాధవరెడ్డి ,అఖిల్ ,జోగం మహేష్ ,మామిడి సతీష్ వెంకటేష్ సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.






ఆవుల సంజీవ రెడ్డి
డైరెక్టర్ ఆఫ్ ఏపీఆర్ గ్రూప్

# కోకాపేట వరకే రికార్డు ధరలు

## మిగిలిన ప్రాంతాల్లో బహిరంగ మార్కెట్ కంటే తక్కువే
## హైదరాబాద్ గ్రేత్‌కు కోకాపేట భూముల ధరలే నిదర్శనం
## త్రిపుల్ వన్ జీవో పరిధిలో మార్కెట్లోకి వచ్చే భూములు తక్కువే
## వేల ఎకరాల భూములు ఉన్నా లావాదేవీలకు ఆస్కారం లేదు
## దీంతో రియల్ మార్కెట్‌కు ప్రయోజనం ఉండదు
## ఇప్పుడంతా ముచ్చెర్ల, ముంబై హైవేలదే రియల్ హవా

హైదరాబాద్ నగరానికి మణిహారంగా ఉన్నా ఓఆర్ఆర్, జంట జలాశయాలు నగరంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంగా కోకాపేట్ వంటి భౌగోళిక అంశాలతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన మౌలిక వసతులు కోకాపేటలోని నియోపోలీస్ లే అవుట్‌కు డిమాండ్ తీసుకువచ్చిందని, దీంతోనే ఆ భూముల కోసం రియల్ ఎస్టేట్ సంస్థలు పోటీపడుతున్నాయి. హైదరాబాద్‌లో ఇటీవల పెరిగిన అల్ట్రా ప్రీమియం కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా ఖరీదైన విల్లాలకు అనువుగా ఉండటంతోనే రికార్డు స్థాయిలో ధర పలికింది. ఈ ప్రభుత్వం నిర్వహిస్తున్న భూముల వేలంతో బహిరంగ మార్కెట్లో ధరలు పెరిగే అవకాశం ఉన్నా... ఆయా ప్రాంతాలకు అనుగుణంగానే ధరల్లో వ్యత్యాసం ఉంటుంది తప్పా... అంచనాలకు మించి ధరలు పెరిగే అవకాశమే లేదంటున్న ఏపీఆర్ గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ ఆవుల సంజీవ రెడ్డితో ఈ వారం విశాలభారతి రియల్ టాక్.



అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు, 200 ఫీట్ల విశాలమైన రోడ్లు, వచ్చే 2530 ఏండ్ల వరకు అవసరమైన సదుపాయాలను కల్పించి లే అవుట్ డిజైన్ చేయడంతోనే కోకాపేట నియోపోలీస్ మోస్ట్ ప్రీమియం ప్రాజెక్టుగా నిలిచింది. ఆ ప్రాంతంలోని భౌగోళిక స్థితిగతులు, రియల్ ఎస్టేట్‌కు ఎంతో అనుకూలంగా ఉండటంతోనే తొలిసారిగా భూముల వేలంలోని పాల్గొని మూడు ఎకరాల విస్తీర్ణంలోని భూములను కొనుగోలు చేశాం. దేశంలో మరే ప్రాంతానికి లేనంతగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి డిమాండ్ ఉండటంతోనే ఆ స్థాయిలో ధర పలికింది. అయితే ఆ రికార్డు స్థాయిలో భూములకు ధర వచ్చినా... కేవలం ఆ ప్రాంతానికి పరిమితం అవుతుందని, మిగతా లే అవుట్లకు ఆ స్థాయిలో ధర వచ్చే అవకాశాలు తక్కువేనని మోకీలా, బుద్వేల్ వంటి ప్రాంతాల్లోని భూముల వేలంతో మెరుగైన వసతులు కలిగిన వెంచర్లు అందుబాటులోకి వస్తాయి. నగరంలో ఏటా పెరిగిన జనాభా, వాహనాల రద్దీతో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ఉన్న ప్రశాంత వాతావరణం క్రమంగా తగ్గిపోతుంది. దీంతో ఇక్కడ స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నవారు విశాలమైన, లగ్జరీయస్ ఆవాసాల కోసం సిటీ దాటి వెళ్లిపోతున్నారు. అలాంటి వారికి అనువుగా భారీ ప్రాజెక్టులను నిర్మించేందుకు కోకాపేటలోని నియోపోలిస్‌తో సాధ్యం అవుతుంది. వీరంతా ఇప్పుడు రీ లోకేట్ అయ్యేందుకు ప్రాధాన్యతనిచ్చే వాటిలో ఈ ప్రాంతం ఉంటుంది.

**ఈస్ట్ సిటీకి ఫుల్ డిమాండ్...**

వెస్ట్ సిటీ కేంద్రంగా భూముల లభ్యత క్రమంగా తగ్గిపోతుంది. ప్రస్తుతం అక్కడ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు సరిపోతాయి. ఇకపై ఈస్ట్ సిటీకి క్రమంగా డిమాండ్ వస్తోంది. ఇందులో కండ్లకోయ నుంచి మొదలు కుంటే ఆదిభట్ల వరకు మార్కెట్ ప్రోగ్రెసివ్‌గా కదులుతోంది. వెస్ట్ సిటీతో పోల్చితే ధరలు తక్కువగా ఉండటం, భూముల లభ్యత ఎక్కువగా ఉండటం ఈ ప్రాంతానికి కలిసివచ్చే అంశాలు. దీంతోపాటు మెరుగైన రవాణా, రోడ్డు సౌకర్యాలతో హైదరాబాద్ నలువైపులా విస్తరిస్తుండగా... ఆ ప్రాంతంలో రెసిడెన్షియల్ ప్రాజెక్టులు విస్తరించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎబౌవ్ మిడిల్ క్లాస్ వర్గాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, సాధారణ, మధ్య స్థాయి పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా ఈ ఈస్ట్ సిటీ అనుకూలంగా ఉండటంతో వచ్చే మూడేళ్లలో వందలాది విల్లా ప్రాజెక్టులు, గేటెడ్ కమ్యూనిటీలు అందుబాటులోకి వస్తాయి. అందుకే ఈ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని సాగర్ హైవే, ముచ్చెర్ల ఫార్మా సిటీ, ఘట్ కేసర్, ఉప్పల్ ప్రాంతాల్లో విల్లా ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం.

ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన మౌలిక వసతులతో సిటీ నలువైపులా రియల్ ఎస్టేట్ వ్యాపారం విస్తరించినట్లుగానే... ఫార్మా సిటీ నిర్మాణం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి గేమ్ ఛేంజర్‌గా మారనుంది. ముఖ్యంగా ఈస్ట్ సిటీకి అనూహ్యరీతిలో రియల్ భూమ్‌ను తీసుకువస్తోంది. ఫార్మా సిటీతో 50వేల మంది మొదటి దశలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీంతో సాగర్ హైవే, వనస్థలిపురం, ఆదిభట్ల, ముచ్చెర్ల పరిసర ప్రాంతాలలో రెసిడెన్షియల్ జోన్లు విస్తరిస్తాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో చెప్పుకోదగిన విల్లా ప్రాజెక్టులు లేకపోవడంతో ఆధునిక జీవనప్రమాణాలకు వీలుగా ఏపీఆర్ గ్రూప్ నుంచి సాగర్ హైవే, హయత్ నగర్ ప్రాంతాల్లో రెండు భారీ విల్లా ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంతానికి వన్నె తెచ్చేలా ఈ ప్రాజెక్టులను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాం. వనస్థలిపురం కేంద్రంగా 10 ఎకరాల విస్తీర్ణంలో ఏపీఆర్ క్రిస్టెల్ ఎవెన్యూ, సాగర్ హైవేలోని బ్రాహ్మణపల్లిలో 45ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఏపీఆర్ ప్రవీన్స్ గోల్డెన్ లీఫ్ డూప్లెక్స్, ట్రిపులెక్స్ విల్లా ప్రాజెక్టులను చేపట్టాం. వీటితో ఈ ప్రాంతంలో ఉన్న డిమాండ్‌కు తగినట్లుగా అందుబాటులోకి రానున్నాయి.

**సిటీ నలువైపులా ఏపీఆర్ విస్తరణ**

ఆవుల కృష్ణా రెడ్డి సారథ్యంలో 2016లో నిర్మాణ రంగంలోకి ఏపీఆర్ గ్రూప్ అడుగుపెట్టింది. ఇప్పటివరకు 5 మెగా లగ్జరీ విల్లా ప్రాజెక్టులతో సుమారు 3.5మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో



నిర్మాణాన్ని పూర్తి చేశాం. వీటితోపాటు 6 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణం నిర్మాణంలో ఉంది. 34 ఎకరాల విస్తీర్ణం పటాన్‌చెరులో ఏపీఆర్ ప్రవీన్స్ లగ్జిరియా, 9 ఎకరాల విస్తీర్ణంలో నేచర్, ప్రైమ్ పేరిట లగ్జరీ విల్లా ప్రాజెక్టులను నిర్మించాం. బాచుపల్లిలో సిగ్నేటర్ విల్లా ప్రాజెక్టు చివరి దశలో ఉంది. దీంతోపాటు బాచుపల్లిలో 15 ఎకరాలలో హిల్‌సైడ్, 10 ఎకరాలలో కొల్లూరులో విల్లా ప్రాజెక్టు, సాగర్ హైవేలో 45 ఎకరాలకు పైగా డూప్లెక్స్, ట్రిపులెక్స్ విల్లా ప్రాజెక్టులతోపాటు, పటాన్‌చెరు, గాగిల్లాపూర్, వనస్థలిపురం వద్ద భారీ విల్లా ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి. శ్రీశైలం హైవే, ముచ్చెర్ల ఫార్మా సిటీ కేంద్రంగా వచ్చే రెండేళ్లలో 200 ఎకరాల విస్తీర్ణంలో ఉండే భారీ లే అవుట్‌కు ల్యాండ్ పూలింగ్ దశలో ఉన్నాం. అదేవిధంగా మార్కెట్‌లో అన్ని నిర్మాణ అనుమతులు వచ్చిన తర్వాతే ప్రాజెక్టులను విక్రయిస్తున్న సంస్థలలో ఏపీఆర్ ముందు వరుసలో ఉంటుంది. ప్రస్తుతం ప్రీలాంచింగ్ ఆఫర్లతో కస్టమర్ల ముంచే ఎన్నో సంస్థలు ఉన్నాయి. కానీ నిర్ణీత గడువులోగా ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు, నిబంధనలకు లోబడి నిర్మాణం చేయడానికి ఏపీఆర్ తొలి ప్రాధాన్యతనిస్తూ ప్రాజెక్టులను చేపడుతుంది.

### 111 జీవో భూములు తక్కువే...

త్రిపుల్ వన్ జీవోను రద్దు చేస్తున్నట్లుగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించినప్పటి నుంచి ఆ చుట్టూ ఉండే ప్రాంతాల్లో వేల ఎకరాల భూములు బహిరంగ మార్కెట్లోకి వస్తుందని, దీంతో ధరలు ఆమాంతం పడిపోతాయనే వాదనలకు తావే లేదు. వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆ భూముల్లో క్రయవిక్రయాలకు వచ్చేవి చాలా తక్కువ పరిమాణమే. సంపన్న, వ్యాపార, పారిశ్రామికవేత్తల చేతుల్లోనే పదుల ఎకరాల విస్తీర్ణంలో ఉందని, వీరంతా కొని అమ్మేందుకు ఆ భూములను కొనలేదని, కేవలం వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఆ భూములను కొనుగోలు చేశారు. కాబట్టి దీంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి వచ్చే నష్టమేమి ఉండదు. రైతుల వద్ద ఉన్న ఆ కొద్ది భూములను పూలింగ్ చేయడానికి కూడా అవకాశాలు తక్కువే ఉన్నాయని, ఇప్పటికే విల్లాలు, ఫాం హౌజ్‌ల నిర్మాణంతో వందల ఎకరాల విస్తీర్ణంలో ఉండే లే అవుట్లను జీవో నెం. 111 పరిధిలో ఊహించలేం.

## 'స్కంద' ఆఫ్‌లైన్ ప్రమోషన్స్ కిక్‌స్టార్ట్



మాస్ మేకర్ బోయపాటి శ్రీను 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ఉస్తాద్ రామ్ పోతినేనితో మాస్ యాక్షన్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ 'స్కంద- ది ఎటాకర్' రూపొందిస్తున్నారు. మోస్ట్ హ్యాపనింగ్ హీరోయిన్ శ్రీలీల ఈ చిత్రం కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవలే చిత్ర యూనిట్ మొత్తం షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి. టైటిల్ గ్లింప్స్ కు అద్భుతమైన స్పందన లభించగా, థమన్ స్కోర్ చేసిన ఫస్ట్ సింగిల్ మ్యూజిక్ చార్ట్‌లలో టాప్ లో ఉంది. ఈలోగ మేకర్స్ ఆఫ్‌లైన్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఈ ఫిల్మ్ స్టాండీలు విడుదలయ్యాయి, అన్ని చోట్ల ఏర్పాటు చేయబడ్డాయి. స్టాండీ ఇమేజస్ ఒకదానిలో రామ్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో కనిపిస్తున్నారు. మరొక ఇమేజ్ రామ్, శ్రీలీల రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రజంట్ చేస్తోంది. యాక్షన్ పోస్టర్ మాస్‌ని ఆకట్టుకుంటే, రొమాంటిక్ పోస్టర్ ఫ్యామిలీ ఆడియన్స్‌ని మెప్పిస్తుంది. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి, సినిమా చూడాలనే క్యూరియాసిటీని మరింత పెంచడానికి రెగ్యులర్ అప్‌డేట్‌లతో ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.




## 17న 'టైగర్ నాగేశ్వరరావు' టీజర్

మాస్ మహారాజా రవితేజ తన తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు' వంశీ దర్శకత్వంలో చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్స్-ది కాశ్మీర్ ఫైల్స్ , కార్తికేయ 2 తర్వాత బ్యానర్ నుండి వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు టైగర్ దండయాత్ర మొదలుకాబోతుంది. ఆగస్ట్ 17న ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. టైగర్ నాగేశ్వరరావు రాకకు చిహ్నంగా టీజర్ పోస్టర్‌లో బిగ్ యాక్షన్‌లోకి దిగుతున్నట్లు కనిపిస్తోంది. దర్శకుడు వంశీ ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారు, తనకి నిర్మాతల నుంచి పూర్తి మద్దతు లభిస్తుంది. ఇది రవితేజకు హయ్యెస్ట్ బడ్జెట్ మూవీ. కథకు యూనివర్సల్ అప్పీల్ ఉన్నందున, మేకర్స్ దీనిని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.





## గ్యాప్ ఇవ్వని మిల్కీ బ్యూటీ..

మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి సుదీర్ఘ కాలం అయినా కూడా ఇప్పటికి కూడా బిజీగానే ఉంది. గత మూడు నాలుగు సంవత్సరాలుగా తమన్నా కెరీర్ ఆశాజనకంగా లేదని, కమర్షియల్ గా సక్సెస్ లు దక్కడం లేదని.. ఆమె పనై పోయిందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ అందరి అంచనాలు తారుమారు చేస్తూ బిజీగా ఉంది. సక్సెస్.. ఫ్లాప్ లతో సంబంధం లేకుండా తమన్నా వరుసగా సినిమాలు, సిరీస్ లతో దూసుకు పోతుంది. మిల్కీ బ్యూటీ తమన్నా బిజీ గానే ఉంది. ఆఖ్రీ సచ్ అనే వెబ్ సిరీస్ తో తమన్నా ఈనెల 25న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఢిల్లీలోని బురారీ మరణ ఘటన ఆధారంగా రూపొందించిన ఈ వెబ్ సిరీస్ పై అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా విడుదల అయిన ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ రావడంతో సిరీస్ మంచి స్పందన దక్కించుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. మొత్తానికి మిల్కీ బ్యూటీ తమన్నా చిన్న గ్యాప్ కూడా ఇవ్వడం లేదు. సీనియర్ హీరోయిన్స్ లో ఇంత బిజీగా ఉండటం కవేలం తమన్నాకే చెల్లింది అంటూ ఆమె అభిమానులతో పాటు ఇండస్ట్రీ వర్గాల వారు ఇకా మీడియా సర్కిల్స్ వారు మాట్లాడుకుంటున్నారు. ఇదే జోష్ తో కొనసాగితే మరో అయిదు ఆరు సంవత్సరాల పాటు తమన్నా వినోదాన్ని పంచే అవకాశాలు కనిపిస్తున్నాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## 'పిజ్జా 3' ట్రైలర్ రిలీజ్


మోస్ట్ పాపులర్, సక్సెస్ ఫుల్ హారర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'పిజ్జా'. ఈ ఫ్రాంచైజీ లో వచ్చిన రెండు చిత్రాలు తెలుగు ప్రేక్షకులని విశేషంగా ఆకట్టుకొని, భారీ విజయాలు సాధించి, ప్రత్యేక ఫ్యాన్ భేస్ ని సంపాదించుకున్నాయి. ఇప్పుడు 'పిజ్జా 3' తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇటివలే తమిళంలో విడుదలైన 'పిజ్జా 3' బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. అశ్విన్ కాకుమణి, పవిత్ర మరిముత్తు ప్రధాన పాత్రలలో మోహన్ గోవింద్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'పిజ్జా 3' తమిళనాట అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకొని ఘన విజయం సాధించింది. ఈ చిత్రం తెలుగు రైట్స్ ని సొంతం చేసుకున్న కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్పీ త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. తాజాగా మేకర్స్ ట్రైలర్ ని విడుదల చేశారు. దర్శకుడు మోహన్ గోవింద టేకింగ్ ఎక్స్ టార్డినరిగా వుంది. 'పిజ్జా 3' అవుట్ స్టాండింగ్ హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో పాటు గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని భరోసా ఇచ్చింది ట్రైలర్.

## అక్క దారిలో చెల్లెలు



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీలో పలు సినిమాల్లో సిరీస్ ల్లో నటించిన జాన్వీ సక్సెస్ దక్కించుకోకున్నా కూడా తన హాట్ ఫోటోలతో పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ పాపులారిటీ వల్లే ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమాలో నటించే అవకాశం ను దక్కించుకున్న విషయం తెల్సిందే. అక్క దారిలోనే ఖుషి కపూర్ కూడా అందాల ఆరబోత చేయడం మొదలు పెట్టింది. ఇండస్ట్రీలో చాలా కాలంగా ఉంటున్న ఖుషి కపూర్ ఈ మధ్య కాలంలో హీరోయిన్ గా మెల్ల మెల్లగా అడుగులు వేసే ప్రయత్నాలు చేస్తోంది. అందుకు గాను ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ తో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లోజప్ లో క్లీ వేజ్ షో తో మతి పోగొడుతున్న ఈ అమ్మడి అందాల ఆరబోతకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ రేంజ్ లో అందాల ఆరబోత తో అక్క జాన్వీ కపూర్ కి తక్కువేం కాదు అన్నట్లుగా చెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుంది అనిపిస్తుంది. అతిలోక సుందరి నట వారసురాలిగా ఖుషి కపూర్ కి మంచి ఫాలోయింగ్ ఉంది. ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను షేర్ చేయడం ద్వారా బాలీవుడ్ తో పాటు సౌత్ లో ముఖ్యంగా టాలీవుడ్ లో వరుస ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు లేకపోలేదు అన్నట్లుగా మీడియా సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది.

## జిలేబి ట్రైలర్ విడుదల



నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి, మన్మధుడు లాంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలని అందించిన మోస్ట్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ కె. విజయభాస్కర్ చాలా విరామం తర్వాత చేస్తున్న యూత్ ఫుల్ ఫన్ అండ్ థ్రిల్లర్ ఎంటర్‌టైనర్ 'జిలేబి'. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్‌కే ఆర్ట్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో శివాని రాజశేఖర్ కథానాయికగా నటిస్తోంది. నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్, పాటలకు కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ట్రైలర్ ని విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ అవుట్ అండ్ అవుట్ ఫన్ అండ్ థ్రిల్ రైడ్ ని అందించింది. దర్శకుడు విజయ్ భాస్కర్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఫన్ ఫుల్ యూత్ ఎంటర్ టైనర్ అందించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్ధమౌతుంది. ట్రైలర్ లో శ్రీకమల్, శివాని రాజశేఖర్ పాత్రలు వినోదాత్మకంగా వున్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.